IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com
https://epaper.suryavastavam.com

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

బుధవారం | 12 జూన్ 2024 | తిరుపతి

సంపుటి 1 | సంచిక 8
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


చంద్రబాబు 4.0

## అక్రమాలకు పాల్పడితే తాటతీస్తా

### -వైసీపీ నేతలకు చంద్రబాబు వార్నింగ్



అమరావతి ప్రత్యేక ప్రతినిధి ( సూర్య వాస్తవం) : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించనున్నారు. అమరావతిలో ప్రమాణస్వీకారోత్సవానికి ఇప్పటికే భారీ ఏర్పాట్లు జరిగాయి. మంగళవారం కూటమిలోని మూడు పార్టీలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీల మధ్య శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజాహిత పరిపాలన విషయంలో ఏపీలో ఏం జరగాలనే దానిపై చర్చించారు. అక్రమాలకు పాల్పడితే పరిణామాలు ఉంటాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలకు నాయుడు సాఫ్ట్ వార్నింగ్ ఇచ్చారు. టీడీపీం కూటమి పాలనలో ప్రతీకార రాజకీయాలకు తావు లేదని నొక్కి చెప్పారు. భవిష్యత్తులో హద్దులు దాటకుండా









# సంపాదకీయం

## స్వాతంత్ర్యం వచ్చాక
## తొలిసారి ముస్లిం మంత్రి లేని మంత్రిమండలి

-సల్మాన్ హైదర్



స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత , 2024 కేంద్ర మంత్రివర్గంలో ముస్లిం మంత్రి ఎవరూ లేకపోవడం ఇదే తొలిసారి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా, కేంద్ర మంత్రివర్గంలో ముస్లిం ప్రాతినిధ్యం లేకుండా పోయింది.. 200 మిలియన్ల మంది ముస్లిం సమాజానికి ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో ఎలాంటి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. జూన్ 9 న, నరేంద్ర మోడీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం వలన భారతదేశ 15వ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడు పర్యాయాలు కేంద్ర ప్రభుత్వాన్ని నడిపించిన మొదటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. అయితే, నరేంద్ర మోడీ కేబినెట్‌లో ముస్లిం మంత్రుల గైర్హాజరుతో ఈ చారిత్రక ఘట్టం దెబ్బతింది.ఇటీవలి ఎన్నికల్లో మల్లాపురంలో ఒక్క ముస్లిం అభ్యర్థిని మాత్రమే బీజేపీ నిలబెట్టి ఓడిపోయింది. మోదీ క్యాబినెట్‌లోని చివరి ముస్లిం ఎంపీ ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ, కేంద్ర మైనారిటీ శాఖ మంత్రిగా పనిచేశారు. 2022లో నఖ్వీ రాజ్యసభకు తిరిగి ఎన్నిక కాకపోవడంతో నఖ్వీ స్థానం ఖాళీగా ఉంది.గతం లో బిజెపి తన మంత్రివర్గంలో ముస్లిం మంత్రులను కలిగి ఉంది. 2014లో మోదీ తొలి ప్రభుత్వంలో కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిగా నజ్మా హెప్తుల్లా ప్రమాణ స్వీకారం చేశారు. 2019లో ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ కలరు.. 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో ఇద్దరు ముస్లిం మంత్రులు - షానవాజ్ హుస్సేన్ మరియు ఒమర్ అబ్దుల్లా. ఉన్నారు 1998లో కూడా వాజ్‌పేయి మంత్రివర్గంలో ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ మినిస్టర్ అఫ్ స్టేట్‌గా పనిచేసారు. అయితే, ఈసారి. ప్రధాని మోదీతో పాటు ప్రమాణ స్వీకారం చేసిన 71 మంది మంత్రుల్లో 30 మంది కేబినెట్ మంత్రులు, ఐదుగురు స్వతంత్ర బాధ్యతలు కలిగి ఉన్నారు మరియు 36 మంది మినిస్టర్ అఫ్ స్టేట్. వారిలో ఎవరూ ముస్లిం వర్గానికి చెందినవారు కాదు.కేంద్ర మంత్రివర్గంలో ముస్లిం ప్రాతినిధ్యం లేనప్పటికీ, భారత పార్లమెంట్ గణనీయమైన ముస్లిం ప్రతినిధులను కలిగి ఉన్నది. ఈసారి 24 మంది ముస్లిం అభ్యర్థులు ఎంపీలుగా ఎన్నికయ్యారు, వీరిలో 21 మంది ఇండియా కూటమి నుండి 21 మంది, (ఏ ఐ ఎం ఐ ఎం) (అసదుద్దీన్ ఒవైసీ) ఒకరు మరియు ఇద్దరు స్వతంత్ర ఎంపీలు అబ్దుల్ రషీద్ షేక్, 'ఇంజనీర్ రషీద్' అని పిలుస్తారు మరియు జమ్మూ మరియు కాశ్మీర్ నుండి మహ్మద్ హనీఫా ఉన్నారు.ఆసక్తికరమైన విషయమేమిటంటే, ప్రస్తుత పార్లమెంటులో ఎన్నుకోబడిన సిక్కు లేదా క్రైస్తవ ఎంపీలు ఎవరూ లేరు. అయితే, ఎన్నుకోబడని సిక్కులు మరియు క్రైస్తవ ఎంపీలు మోడీ క్యాబినెట్‌లోకి ప్రవేశించారు - రవ్‌నీత్ సింగ్ బిట్టు మరియు జార్జ్ కురియన్. భారతదేశంలో గణనీయమైన ముస్లిం జనాభా ఉన్నందున ప్రస్తుత మంత్రివర్గంలో ముస్లిం మంత్రులు లేకపోవడం ఒక కొరత.. ఈ మినహాయింపు భారతీయ సమాజంలోని అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహించడానికి బిజెపి నిబద్ధతపై ప్రశ్నలను లేవనెత్తుతుంది. మోడీ నాయకత్వంలో భారతదేశం పురోగమిస్తున్న కొద్దీ, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహించే సమ్మిళిత ప్రభుత్వం అవసరం చాలా అవసరం. దేశంలోని అత్యున్నత నిర్ణయాధికార సంస్థలో ప్రతి సమాజం ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు చూడటం భారతదేశ ప్రజాస్వామ్యం యొక్క ఆరోగ్యం మరియు స్థిరత్వానికి చాలా అవసరం.

## నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం జూన్ 11 (సూర్య వాస్తవం) : జూన్ 12న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం కానున్నట్లు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన పాఠశాలల పునఃప్రారంభం సహా పలు అంశాలపై కొత్తగూడెం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పేద పిల్లలకు మంచి విద్య అందించే లక్ష్యంతో అమ్మ ఆదర్శ పాఠశాలలు పనిచేస్తాయని మంత్రి చెప్పుకొచ్చారు.మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం విద్యతోపాటు ఇంగ్లీష్ మీడియం కూడా అందిస్తున్నాం. కళాశాల విద్యకూ పెద్దపీట వేస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలకు మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా విఫలమైంది. రూ.39వేల కోట్లతో మిషన్ భగీరథ పథకం ప్రారంభించినా.. జిల్లాలోని గిరిజన ప్రాంతాలకు వాటర్ సప్లై అధ్వానంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకాన్ని పునరుద్ధరించి గిరిజన ప్రాంతాలకు తాగునీటి సమస్య లేకుండా చేస్తాం. ధరణిపై కమిటీ నివేదిక త్వరలో రానుంది, అందులోని ఇబ్బందికర అంశాలను తొలగించి, పెండింగ్‌లో ఉన్న 2.55లక్షల దరఖాస్తులు పరిష్కరిస్తాం. విత్తనాలు అందుబాటులో లేవని బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. మేలైన ఒకే రకం విత్తనాలపై ప్రచారం చేసి కృత్రిమ డిమాండ్ సృష్టిస్తూ రైతులను బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు గురి చేస్తున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్‌ఉండదంటూ దుష్ప్రచారాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పవర్ కట్ అనే సమస్యే లేదు. ప్రభుత్వ స్థలాలను ఏ స్థాయి వ్యక్తులు కబ్జా చేసినా.. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు మూసుకొని ఉండదు" అని హెచ్చరించారు.

## విమాన ప్రమాదంలో మలావీ ఉపాధ్యక్షుడు పాటు తొమ్మిది మంది దుర్మరణం



న్యూఢిల్లీ జూన్ 11 (సూర్య వాస్తవం) : తూర్పు ఆఫ్రికా దేశమైన మలావీ ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా (51) విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన భార్యతో సహా విమానంలో ప్రయాణిస్తున్న తొమ్మిది మంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మలావీ అధ్యక్షుడు లాజరస్ చక్వేరా కార్యాలయం మంగళవారం ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించింది. ఒకరోజు జాతీయ సంతాప దినంగా ప్రకటించారు.సంఘటన వివరాల ప్రకారం, మలావీ మాజీ అటార్నీ జనరల్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు చిలిమా సహా మరో తొమ్మిది మంది సైనిక విమానంలో ప్రయాణిస్తుండగా సోమవారం అదృశ్యమైంది. ప్రతికూల వాతావరణం కారణంగా ఉత్తర నగరమైన జుజులో విమానం ల్యాండ్ కావడంలో విఫలమైంది. దీంతో రాజధాని లిలాంగ్వేకి తిరిగి రావాలని సందేశం అందింది. కానీ విమానం తిరిగి రాకుండానే అదృశ్యం కావడంతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు పర్వత ప్రాంతంలో విమానం శకలాలను కనుగొన్నారు. ఒక్కరు కూడా ప్రాణాలతో బయటపడకపోవడంతో మలావీలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఇది అత్యంత హృదయవిదాకరమైన సంఘటన అని, ఈ విషయం తెలియజేయడానికి విచారం వ్యక్తం చేస్తున్నానని చక్వేరా తెలిపారు.

## మలేరియా వ్యతిరేక మాసోత్సవం పై అవగాహన కార్యక్రమం

మద్దికేర జూన్ 11 (సూర్య వాస్తవం) : మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారిణులు డాక్టర్ శ్రీలక్ష్మి,డాక్టర్ రాగిణి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆశాడే కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణులు మాట్లాడు తూ ఆశా కార్యకర్తలు మాతా శిశు మరణా లు నివారించడానికి గర్భవతులకు ఫోన్ నెంబర్లను సేవ్ చేయించాలని, మెసేజ్లను వినిపించాలని మరియు మాత శిశు ఆరోగ్య సేవలపై అవగాహన పెంచాలని తెలియ జేశారు.అధిక ప్రమాద సంకేతాలు ఉన్న గర్భవతులను మరియు రక్తహీనత గల గర్భవతులను గుర్తించి తగిన చికిత్స వైద్యా ధికారులచే అందజేయాలని సూచించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఐదు సంవత్సరం లోపల పిల్లలు ఉన్న వారికి అతిసార, విరేచనాలు నివారణకు కృషి చేయాలని వారు తెలియజేశారు.అనంతరం ప్రతి సంవత్సరం జూన్ మాసంలో నిర్వహిం చే మలేరియా వ్యతిరేక మాసోత్సవాలపై ఆశా కార్యకర్తలకు అవగాహన కలిగించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి సాయంత్రం వేపాకు పొగ పెట్టుకోవా లని ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎద్యుకే టర్ అక్బర్ బాషా,ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్య నారాయణ,ల్యాబ్ టెక్నీషియన్ విజయ కుమార్,ఫార్మసిస్ట్ జ్యోతిబాయ్,హెల్త్ ప్రొవైడర్లు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆర్థిక పురోభివృద్ధిలో యువతదే కీలకపాత్ర

– తెలంగాణ జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్




సిద్దిపేట జూన్ 11 (సూర్య వాస్తవం) : 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల స్థూల జాతీయోత్పత్తిగా ఎదిగేందుకు భారత్ కు పుష్కల అవకాశాలు ఉన్నాయని, ఇది వికసిత్ భారత్ ద్వారా సాధ్యం అవుతుందని, అందులో యువత ప్రముఖ పాత్ర పోషించాలని తెలంగాణ, జార్ఖండ్ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ అన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు లో జూన్ 11వ తేదీన జరిగిన కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం మూడో స్నాతకోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ మాట్లాడుతూ. భారత స్థూల జాతీయోత్పత్తికి 18% పైగా వ్యవసాయమే ఆధారమైన నేపథ్యంలో మరింత వృద్ధిరేటుకై ప్రభుత్వం సహజ, సేంద్రియ వ్యవసాయానికి మరింత మద్దతునిస్తుందని తెలిపారు. వ్యవసాయంతోపాటు ఉద్యాన అటవీ రంగాలకు ప్రాధాన్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో 70% పైగా గ్రామీణులకు ప్రధాన ఆదాయ వనరు వ్యవసాయమే అని, 82 శాతం పైగా చిన్న సన్నకారు రైతులే అని పేర్కొన్నారు. విద్యార్థులు విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలని కష్టాలు ఎదురైతే విరామం ఇవ్వచ్చు కానీ వెనుక తిరిగొద్దని గవర్నర్ పిలుపునిచ్చారు. పెద్దగా ఆలోచించాలని వాటిని చేరుకునేందుకు ఆరంభం సైతం చేరువ అంతే పెద్దగా ఉండాలని అన్నారు. ప్రపంచంలో అబ్రహం లింకన్, నరేంద్ర మోడీ ప్రపంచంలో తనదైన ముద్ర వేశారని, పేదరికం ఆకలి బాధతో కొట్టుమిట్టాడుతున్న జనాలకు వాటి నుంచి విముక్తి కల్పించిన గొప్ప వ్యక్తి భారత ప్రధాని నరేంద్ర మోడీ అని గవర్నర్ పేర్కొన్నారు. చదువుతో సహా ప్రతి అంశంలో నాణ్యతను చూపించినట్టయితే విజయం తథ్యమని అందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. విద్యలో నాణ్యతను పెంపొందించేందుకు రాజ్ భవన్ ఎప్పుడు సిద్ధంగానే ఉంటుందని ఈ సందర్భంగా గవర్నర్ తెలిపారు. తరుగుతున్న సాగు నేల, సహజ వనరులు, పంటల ఉత్పాదకత అలాగే పర్యావరణ మార్పుల నేపథ్యంలో సుస్థిర ఆహార, పోషక భద్రత సాధించడంతోపాటు సూపర్ ఎకానమిక్ పవర్ గా భారత్ ఎదిగేందుకు టెక్నాలజీ ఆధారిత వ్యవసాయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ వి. గీతాలక్ష్మి అన్నారు. స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ. ప్రెసిషన్ ఫామింగ్, బిగ్ డేటా, కృత్రిమ మేదస్సు, రోబోట్స్, డ్రోన్స్, రిమోట్ సెన్సింగ్ వంటి ఆధునిక వ్యవసాయ విజ్ఞానాన్ని రైతులకు పరిచయం చేయాలని, దాని ద్వారా పంటల ఉత్పాదకత పెరుగుతుందని ఆమె అన్నారు. పంట కోతనంతరం 20 నుంచి 30 శాతం దిగుబడి నష్టం జరుగుతున్న నేపథ్యంలో, పంట ఉత్పత్తుల మేలైన నిల్వలకు కావాల్సిన సదుపాయాల్ని కల్పించుకోవాలని అన్నారు. స్పీడ్ బ్రేకింగ్ ఉంటాయి ఆధునిక పరిజ్ఞానంతో తక్కువ వ్యవధి ఉండే నూతన రకాల అభివృద్ధి రెండు మూడు సంవత్సరాల్లోనే పూర్తవుతుంది అన్నారు. జీన్ ఎడిటింగ్, జీన్ పిరమిడ్ పద్ధతుల ద్వారా చలిని, అధిక వేడిని, నీటి ఎద్దడిని తట్టుకునే పంట రకాల రూపకల్పన సుసాధ్యమని పేర్కొన్నారు. ఉపాధి కోసం ఎదురుచూసే వ్యక్తిగా కంటే ఉపాధి కల్పించే శక్తిగా విద్యార్థులు ఎదగాలని డాక్టర్ గీతా లక్ష్మి పేర్కొన్నారు. ఎమ్మెస్సీ హార్టికల్చర్ లో అన్ని విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను ఎస్కేఎల్ టి ఎస్ హెచ్ గోల్డ్ మెడల్, అలాగే విద్యార్థినిలలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను, ఇంకా కూరగాయల విభాగంలో టాపర్గా నిలిచినందుకుగాను గాను ఎం.మాళవిక మూడు గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. పండ్ల శాస్త్ర విభాగంలో జిఎస్ దివ్య, పూల శాస్త్ర విభాగంలో పీ. విద్య శ్రీ, అలాగే ఔషధ, సుగంధ ద్రవ్య పంటల విభాగంలో పి.మహేశ్వరి గోల్డ్ మెడల్స్ అందుకున్నారు.

## ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు విషయంలో కేసీఆర్‌కు నోటీసులు



హైదరాబాద్ జూన్ 11 (సూర్య వాస్తవం) : ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు విషయంలో కేసీఆర్‌కు నోటీసులు అందాయి. ఈనెల 15లోగా వివరణ ఇవ్వాలంటూ జస్టిస్ నర్సింహారెడ్డి ఈ నోటీసులు జారీ చేశారు. కాగా విచారణకు హాజరయ్యేందుకు జులై 30 వరకు సమయం కావాలని కేసీఆర్ కోరారు.డు అంశాల విచారణ కొనసాగుతోందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నోటీసుల్లో పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్లాంట్లపై విచారణ కొనసాగుతోందని అన్నారు. టెండర్ల ప్రక్రియ లేకుండా ఒప్పందాలు జరిగాయని, 25 మందికి నోటీసులు ఇచ్చామని నరసింహారెడ్డి పేర్కొన్నారు. కాగా మాజీ సీఎం కేసీఆర్ మాత్రం ఇంకా సమాధానం ఇవ్వలేదని, సమయం కావాలని కోరారని వివరించారు. మాజీ సీఎండీ, ప్రస్తుత సీఎండీలతో సమావేశం అయ్యామని తెలిపారు. నిన్న (సోమవారం) మాజీ సీఎండీ ప్రభాకర్ రావు, నాటి ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ చందాతో సమావేశం అయ్యామని నరసింహా రావు వివరించారు. కాగా మూడు నిర్ణయాలు అప్పటి ప్రభుత్వం మాత్రమే తీసుకుందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. జెన్‌కోకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఎస్కే జోషి, అరవింద్ కుమార్‌లతో ఇవ్వాళ (మంగళవారం) సమావేశం అయ్యామని చెప్పారు. అరవింద్ కుమార్ అప్పుడే రేగ్యులేటరీ కమిషన్‌కు లేఖ రాశారని, అయితే పట్టించుకోలేదని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినప్పుడు కేంద్రానికి అధికారం ఇవ్వాలని, అయితే రెండు రాష్ట్రాల ఒప్పందంతో ఛత్తీస్‌ఘడ్‌కు అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. భారీగా నిధులు ఖర్చు చేసి పవర్ కొనుగోలు చేశారని, మొత్తం ప్రక్రియలో ఎంత నష్టం అనేది తేల్చాల్సి ఉందని నరసింహా రెడ్డి పేర్కొన్నారు.ఇక భద్రాద్రిలో సబ్ క్రిటికల్ టెక్నాలజీని పెట్టారని, అంతటా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ పెట్టారని నరసింహా రెడ్డి వివరించారు. యాదాద్రిలో నామినేషన్ బేస్‌లో ఇచ్చారని, ఇంకా పూర్తి కాలేదని అన్నారు. ఆగస్టు వరకు ఒక లైన్ అందుబాటులోకి వస్తుందని అంటున్నారు కానీ రైల్వేలైన్ వెయ్యలేదని పేర్కొన్నారు. అధికారుల నుంచే కాకుండా ప్రముఖులు నుంచి కూడా సమాచారం తీసుకుంటున్నామని అన్నారు.

## గొర్రెల స్కామ్.. 2వ రోజు కస్టడీ విచారణ..




హైదరాబాద్ జూన్ 11 (సూర్య వాస్తవం): తెలంగాణ లో గొర్రెల స్కామ్ దర్యాప్తులో ఏసీబీ అధికారులు స్పీడ్ పెంచారు. నిందితులను ఏసీబీ అధికారులు కస్టడీ లోకి తీసుకుని విచారిస్తున్నారు. రెండవ రోజు మంగళవారం మాజీ పశు సంవర్ధక శాఖ ఎండీ రాంచందర్ నాయక్, ఓఎస్డీకళ్యాణ్ లను విచారించనున్నారు.మొదటిరోజు సోమవారం కస్టడీ విచారణలో రామచందర్.. నోరు మెదపలేదు. అలాగే ఓఎస్డీ కళ్యాణ్ కూడా విచారణకు సహకరించలేదు. గొర్రెల స్కీము యూనిట్ కాస్ట్ పెంపు, దళారుల ప్రమేయంపై ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నారు. ఎవరి ప్రమేయంతో దళారి, భోగస్ కంపెనీతో గొర్రెలను రైతులకు కొనుగోలు చేసి ఇవ్వాలని ఆదేశించారన్న కోణంలో విచారణ కొనసాగుతోంది. రామచందర్, కళ్యాణ్‌లను ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారిస్తున్నారు. ఈరోజు కస్టడీ విచారణలో రాజకీయ నాయకుల పాత్ర, ఓఎస్డీ కళ్యాణ్ ఫైల్స్ తరలింపు, కాల్చివేత వీటన్నింటిపై ఏసీబీ అరా తీస్తోంది.కాగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న పశు సంవర్ధక శాఖ మాజీ ఎండీ రామ్ చందర్ నాయక్.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్‌లను మూడు రోజులపాటు ఏసీబీ కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో సోమవారం వారిని కస్టడీలోకి తీసుకుని అధికారులు విచారించారు.కాగా గొర్రెల స్కామ్‌లో ఇప్పటికే 10 మందిని నిందితులుగా గుర్తించి పలువురిని అరెస్ట్ చేశారు. గొర్రెల స్కామ్‌లో మొదట రూ. 2.10 కోట్లు దారి మళ్ళినట్టు గుర్తించారు. పశు సంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామ్ చందర్ నాయక్ , ఓఎస్డీ కళ్యాణ్ అరెస్ట్‌తో రూ.700 కోట్ల స్కామ్ జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. దీనికి సంబంధించి కీలక ఆధారాలు సేకరించింది. కస్టడీ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కాంట్రాక్టర్ మోహినొద్దిన్ పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## గంగమ్మకు పూజలు

విశాఖపట్నం జూన్ 11 (సూర్య వాస్తవం) : ఈ నెల 14వ తేదీ అర్ధరాత్రి నుంచి మళ్లీ విశాఖలో చేపల వేట సాగనుంది. ఏప్రిల్ 14 నుంచి జూన్ 15వరకు చేపల వేటను ప్రతి ఏడాది నిషేధిస్తున్న విషయం తెలిసిందే. 61 రోజులు ఖాళీగా ఉన్న మత్స్యకారులు 14వ తేదీ అర్ధరాత్రి నుంచి మళ్లీ చేపలవేటకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బోట్లు, వలల మరమ్మతులు చేసుకున్నారు.వేట ప్రారంభం సందర్భంగా మత్స్యకారుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లికి పూజలు చేశారు.మత్స్యవేట సజావుగా సాగి ఎలాంటి విపత్తులు ఆటంకాలు ఎదురవ్వకుండా ఉండేలా గంగమ్మతల్లి రక్షించాలని మహిళలు హారతులు పట్టి పూజలు చేశారు.

## రేరా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

హైదరాబాద్ జూన్ 11 (సూర్య వాస్తవం) : సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఛైర్మన్, సభ్యులు కలిసారు. సీఎంను చైర్ పర్సన్ జస్టిస్ రాజశేఖర్ రెడ్డి, సభ్యులు ప్రదీప్ కుమార్ రెడ్డి పల్లె, రిటైర్డ్ ఐఏఎస్ చిత్రా రాంచంద్రన్ కలిసారు. రేరా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సీఎం సూచించారు. రేరా చట్టం అమలు ద్వారా కొనుగోలుదారులు మోసపోకుండా చట్టాన్ని అమలుచేయాలని అన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి

విజయవాడ జూన్ 11 (సూర్య వాస్తవం) : విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందాడు. విజయవాడ కృష్ణలంక శంకర్ మఠం లైన్లో ఘటన జరిగింది. భవన నిర్మాణంలో కప్ బోర్డు పనులు చేసే కార్మికుడు ఒక్క సారిగా విద్యుత్ ఘాతుకానికి గురై కింద పడిపోయాడు. చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు విజయనగరం జిల్లాకు చెందిన నేలయ్య గా గుర్తించారరు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుర.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
అమరావతి
గుంటూరు, ఉమ్మడి కృష్ణా

# రాష్ట్ర ప్రజలు కూటమి మంచి చేస్తుందని నమ్మకంతో ఉన్నారు

- చంద్రబాబును ఎన్డీఏ కూటమి శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవ ఎన్నిక
- జైల్లో ఉన్నపుడు చంద్రబాబు నాయుడు చాలా నలిగిపోయారు
- కూటమి విజయం యావత్ దేశానికి స్ఫూర్తి
- శాసనసభ పక్ష సమావేశంలో పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు



అమరావతి ప్రత్యేక ప్రతినిధి ( సూర్య వాస్తవం) : విజయవాడ ఏ కన్వెన్షన్‌లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి శాసన సభా పక్ష సమావేశం జరిగింది. కూటమి తరపున గెలుపొందిన ఎమ్మెల్యేలంతా ఈ సమావేశానికి హాజరై చంద్రబాబును ఎన్డీఏ కూటమి శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చంద్రబాబును ముఖ్యమంత్రి అభ్యర్థిగా పవన్ ప్రతిపాదించగా...ఆ తీర్మానాన్ని కూటమి నేతలు ఏకగ్రీవంగా అంగీకరించి ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు పంపనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కూటమికి గవర్నర్ ఆహ్వానం పలకనున్నారు. తనను ఎన్డీఏ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నందుకు టీడీపీ అధినేత ధన్యవాదాలు తెలిపారు.ఈ సమాశానికి టీడీపీ అధినేత చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితోపాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు గురించి పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును పక్కనపెట్టుకొని తాను ఒక మాట చెప్పాలని, జైల్లో ఉన్నపుడు ఆయన చాలా నలిగిపోయారని, తాను చూశానని ,ఎమోషనల్ అయ్యారు. భువనేశ్వరమ్మ బాధను చూశాను, అమ్మా మీరు కన్నీళ్లు పెట్టకండి, మంచి రోజులు వస్తాయని ఆ రోజు జైల్లో చెప్పానని, తాను అన్నట్లే మంచి రోజులు వచ్చాయని పవన్ చెప్పారు.మనస్ఫూర్తిగా చంద్రబాబు కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సుపరిపాలన కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారని, ఆ సుపరిపాలనను చంద్రబాబు అందజేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో అభివృద్ధిని సమిష్టిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పవన్ అన్నారు. కూటమి విజయం యావత్ దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. కూటమి అంటే ఎలా ఉండాలి, కలసికట్టుగా ఎలా ఉండాలి అని చేసి చూపించామని చెప్పారు. రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజలు కూటమి మంచి పాలన అందిస్తుందని నమ్మకం పెట్టుకున్నారని, కాబట్టి కక్ష సాధింపులు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదని సూచించారు.

## కూటమికి ఇది అనూహ్య విజయం.....

### -శాసనసభాపక్ష సమావేశంలో పురందేశ్వరి



అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడిన క్షణంలోనే విజయంపై అందరికీ నమ్మకం ఏర్పడిందని బీజేపీ ఏపీ చీఫ్ పురందేశ్వరి చెప్పారు. అయితే, ఇంత ఘన విజయాన్ని మాత్రం ఊహించలేదని చెప్పుకొచ్చారు.కూటమికి ఇది అనూహ్య విజయమని చెప్పారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో మాట్లాడుతూ, ఐదేళ్ల జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు నిజమైన సంక్షేమానికి దూరమయ్యారని చెప్పారు. అభివృద్ధి అనే పదానికి అర్థం లేకుండా పోయిందన్నారు.ప్రజావ్యతిరేక పాలనను అంతమొందించాలని నిర్ణయించుకున్న ప్రజలు.. కూటమికి అనూహ్య విజయాన్ని కట్టబెట్టారని, ఇందుకు వారికి సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని పురందేశ్వరి చెప్పారు. 'చంద్రబాబు యుక్తి, నరేంద్ర మోదీ స్ఫూర్తి, పవన్ కల్యాణ్ శక్తి.. ఈ మూడింటి కలయికే ఇవాల రాష్ట్ర ప్రజల ముందుకు కూటమి రూపంలో వచ్చింది' అని చెప్పారు. ప్రజా సంక్షేమంపైనే దృష్టి పెట్టి, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగాలని ఆకాంక్షించారు.

## జులై 1న ఒక్కొక్కరికి 7 వేలు ఫించన్

### -ఏపీ కొత్త సర్కార్ కసరత్తులు షురూ..!

అమరావతి,జూన్ 11 (సూర్య వాస్తవం) : ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. వీరి విజయానికి ఎన్నికలకు ముందు కూటమి ప్రకటించిన ఉమ్మడి మేనేఫెస్టో కూడా ఒక కారణం. అందులో ఫించన్ల పెంపు అంశం సామాన్యుడిని అమితంగా ఆకర్షించిందని ప్రత్యేకగా చెప్పనవసరం లేదు. వృద్ధాప్య పింఛన్ 4వేలు, దివ్యాంగులకు 6వేలకు పెంచుతామని హామీనిచ్చాయి. ఏప్రిల్ నెల నుంచే పెరిగిన సామాజిక భద్రత పింఛన్లను అందిస్తామని హామీ ఇచ్చింది. పెరిగిన పింఛన్ జులై 1వ తేదీన అందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 65.30 లక్షల మంది పింఛను లబ్ధిదారులుండగా ఇప్పటి వరకు పింఛను నగదు చెల్లింపులకుగాను నెలకు 1,939 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తూ వచ్చింది. ఏప్రిల్ నుంచే 4వేల పింఛను పెంపు అమలు చేస్తే ఒక్కొక్కరికి 7వేల చొప్పున జులై 1న పింఛను పంపిణీ చేయవల్సి ఉంటుంది. పెరిగిన పింఛను 4 వేలుతోపాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు 1000 చొప్పున 3వేలు మొత్తం కలిపి వచ్చే నెలలో ఒక్కొక్కరికి 7 వేలు పంపిణీ చేయనున్నారు. మరోవైపు దివ్యాంగులకు 6 వేల చొప్పున పింఛను జులై 1న పంపిణీ చేయడానికి 4,400 కోట్లు అవసరం అవుతాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఆగస్టు నుంచి అయితే నెలకు రూ.2,800 కోట్లు వ్యయం అవుతుందని లెక్కగట్టిన అధికారులు. ఈ నివేదికను ప్రభుత్వానికి అందించనున్నారు. దివ్యాంగ పింఛనుదారులు రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది ఉన్నారు. వీరికి ప్రస్తుతం రూ.3 వేలు పింఛను అందిస్తున్నారు.

# టిడిపి వారిపైనే వైసీపీ వారు అరాచకాలు చేస్తున్నారు



జగ్గయ్యపేట, సూర్య వాస్తవం : జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వడ్లమూడి రాంబాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రెస్ మీట్ పెట్టి టిడిపి వాళ్ళు అరాచకం చేస్తున్నారు అనడం అస్యాస్పదంగా ఉందన్నారు. ఏ పార్టీ వారు ఈ నియోజకవర్గంలో గొడవలకు పాల్పడుతున్నారు అనేది ప్రజలను అడిగితే చెప్తారన్నారు. అందుకు ఉదాహరణగా వత్సవాయి మండలం డబ్బాకుపల్లి గ్రామంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పోలింగ్ బూతులకు చొచ్చుకొని వచ్చి టిడిపి వారిని దాడి చేసి రక్త గాయాలు చేశారు. టిడిపి దిమ్మెలకు రంగులు పులిమి వైసీపీ నాయకుని పేరు రాసి టిడిపి వారి మనోభావాలు దెబ్బ తినే విధంగా చేశారన్నారు. దాడి చేసే వైసిపి ముఠా నాయకులని, రౌడీ మూకలను ప్రోత్సహించే వైసిపి నాయకులకు తగిన బుద్ధి చెప్తామన్నారు. ఈ సందర్భంగా కట్టా వెంకట నరసింహారావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి వారు దాడి చేస్తున్నారనేది హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత కూడా జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామంలో పొంగల్ అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్తపై దాడి చేసింది మీ వైసీపీ వారు కాదా అని ప్రశ్నించారు. జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామంలో పెట్రోల్ బంకు యజమాని తెలుగుదేశం పార్టీ వీరాభిమాని గంగ నాగరాజు మీద దాడి చేసింది మీ వైసీపీ వారు కాదా, ఇటువంటి దాడులను ప్రోత్సహిస్తుంది మీరు కాదా ఉదయభాను అని ప్రశ్నించారు. గతంలో ఎంతోమంది తెలుగుదేశం పార్టీ నాయకులు పై ఎన్నో అక్రమ కేసులు పెట్టడం జరిగింది. అర్థరాత్రి అరాచకంగా భూక్య పావని అనే ఆమెను తీసుకొచ్చి ప్రమాదానికి కారణం చేసింది ఎవరు అని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు చాలా ఉన్నాయి తవ్వితే తవ్వే కొద్దిగా మీరు చేసిన దాడులు అవినీతి అంతా బయటకు వస్తుందని హెచ్చరించారు. ఇకనైనా గ్రామాలలో మీ వైసీపీ వారి అరాచకాలు మానుకోమని మీ కార్యకర్తలకు చెప్పండి లేదంటే దానికి ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. మా నాయకుడు, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సౌమ్యులు, అరాచకాలను ప్రోత్సహించే వారు కాదు అటువంటి వ్యక్తి గురించి మీరు మాట్లాడటం సరైనది కాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లేపల్లి సుధీర్ బాబు మాట్లాడుతూ సామినేని ఉదయభాను ఓడిపోయి వారం రోజులు కూడా కాలేదు ప్రతిదాడులు చేస్తామంటూ ప్రజాస్వామ్యానికి చాలా విరుద్ధమైన ప్రకటన అన్నారు. సామినేని ఉదయభాను దాడులు చేస్తామని అనడం నియోజకవర్గ ప్రజలు ఎవరూ కూడా హర్షించడం లేదన్నారు. ఓడిపోయిన అన్ని నియోజకవర్గాలలో మేము చేసిన తప్పులు ఏంటి అని వెతుక్కుంటుంటే ఉదయభాను మాత్రం దాడులు చేస్తామనడం కరెక్ట్ కాదన్నారు. ఎలక్షన్స్ అయిన తర్వాత పెనుగంచిప్రోలు మండలంలో ఎన్ని దాడులు జరిగాయి అనేది గ్రామస్థాయిలో మీ లీడర్లు చెప్పింది విని ప్రెస్ మీట్ లు పెట్టడం కాదు, కిందిస్థాయిలోకి వెళ్లి ప్రజలను అడిగి ఎవరు దాడి చేస్తున్నారనేది తెలుసుకోవాలన్నారు. ఈ మధ్య అనిగండ్లపాడు గ్రామంలో గ్రామ సర్పంచి జ్యోతి భర్త అయిన బ్రహ్మం ఏ విధంగా కర్రలు పట్టుకొని తెలుగుదేశం పార్టీ వారిని కొట్టాడు వీడియో ద్వారా చూపించారు. ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న సర్పంచి జ్యోతి భర్త బిసి అయితే సర్పంచ్ టిడిపి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం కరెక్ట్ కాదన్నారు. మన ఎస్సీ ఎస్టీ హక్కులను ఈ విధంగా కాలరాయడం తగదన్నారు. భర్త తప్పులు చేయడం సర్పంచి వెళ్లి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం ఇటువంటివి మానుకోవాలని హెచ్చరించారు. సుబ్బాయిగూడెంలో అనిల్ అనే వ్యక్తి విజయోత్సవ ర్యాలీ చేసుకుంటుంటే అతనిపై వైసీపీ కార్యకర్తలు దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు. పెనుగంచిప్రోలులో మంద కార్తీక్ అనే వ్యక్తి విజయోత్సవ ర్యాలీ అనంతరం పక్క ఊరు కొత్త వేమవరం వెళ్తే అక్కడ వైసీపీ కార్యకర్తలు అతనిని కొట్టి, అతని బండిపై ఉన్న నందమూరి తారక రామారావు గారి స్టిక్కర్ను చెరిపించి అతన్ని కొట్టి చంపారు. ఎవరు దాడులు చేస్తున్నారనేది సామినేని ఉదయభాను తెలుసుకోండి. మీ నాయకులు చెప్పింది విని ప్రెస్ మీట్ లు పెట్టడం సరికాదు, ప్రెస్ మీట్ లో కూర్చున్న నాయకుల యొక్క జీవితాలు ఎలా ఉన్నాయో, వారు ఏమేమి అరాచకాలు అవినీతి పనులు చేస్తున్నారనేది కూడా మీరు తెలుసుకోవాలన్నారు. పెనుగంచిప్రోలు లో ఒక లైట్ పోయిన ప్రజలు వచ్చి మాతో చెప్తే మేము ఈవో గారికి చెప్పి వారి సిబ్బంది ద్వారా లైట్లు పెట్టే పరిస్థితి ఉంది, మళ్లీ మీ నాయకులు శ్రీరంగనీతులు చెప్తున్నారు. మీ నాయకులు ఏదో చెప్పారని మీరు ప్రజలను ఈ విధంగా తప్పుదారి పట్టించడం కరెక్ట్ కాదన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుని దగ్గర నుండి కార్యకర్త వరకు వైసీపీ వారిని ఏ ఒక్కరిని కొట్టడం కానీ తిట్టడం కానీ చేయలేదన్నారు. విజ్ఞతతో మీరు ఈ నియోజకవర్గ అభివృద్ధికి జగ్గయ్యపేట అభివృద్ధికి పూనుకోవాలని అన్నారు. టిడిపి హాయంలో శాంక్షన్ చేసిన రోడ్లను మీరు చేశారని చెప్పుకోవడం, వేదాద్రి ఎత్తిపోతల పథకం, పోలంపల్లి డ్యాము పూర్తి చేయలేకపోయారన్నారు. మీరు ఎక్కడ ఈ నియోజకవర్గంలో అభివృద్ధి చేయలేదన్నారు. ఈ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది అంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ హాయంలోనే జరిగిందన్నారు. మళ్లీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ హాయంలోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, ఎలమంచిలి రాఘవ, గద్దం హుస్సేన్ (ఏసుబాబు), యానాల గోపీచంద్, అడుసుమల్లి ప్రభాకర్, పెంట్యాల శ్రీనివాసరావు, కుక్కల వెంకటేశ్వర్లు, సూర్యదేవర బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల ప్రక్షాళన దిశగా చర్యలు - ఎంపీపీ

- ప్రధానోపాధ్యాయులతో సమావేశం
- ప్రతి పాఠశాలను తక్షణమే పరిశుభ్రం చేయించండి
- ఎంపీపీ పాలడుగురు జోత్స్న



మైలవరం, సూర్య వాస్తవం: మండలంలోని పాఠశాల ల ప్రక్షాళన దిశగా ఎంపీపీ పాలడుగు జోత్స్న చర్యలు ప్రారంభించారు. మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈనెల 13న పాఠశాలలు పునప్రారంభం అవుతున్న నేపథ్యంలో మండలంలోని ప్రతి పాఠశాలను తక్షణమే పరిశుభ్రం చేయించాలని సూచించారు. విద్యార్థుల భవితవ్యమే ప్రధాన లక్ష్యమని పరిశుభ్రతతో కూడిన ఆహ్లాద వాతావరణం లో మాత్రమే విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకుంటారని, అదేవిధంగా మధ్యాహ్న భోజన విషయంలో కూడా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి పాఠశాల కూడా అర్హత కలిగిన ఉపాధ్యాయులను మాత్రమే నియమించుకొని 100% సక్సెస్ అయ్యే విధంగా కృషి చేయాలని పాఠశాల యాజమాన్యాలను కోరారు. ఎంఈఓ చెరుకూరి పుష్పలత మాట్లాడుతూ పాఠశాల పరిశుభ్రత విషయంలో తాను ఎల్లప్పుడూ పాఠశాల యాజమాన్యాలకు అండగా ఉంటామని ఏ విషయంలోనైనా తనను సంప్రదించవచ్చని సూచించారు.

## టీడీఎల్పీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

### -నారా లోకేష్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కేపి



విజయవాడ, సూర్య.వాస్తవం: టీడీఎల్పీ సమావేశంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. విజయవాడలో ఏ కన్వెన్షన్ సెంటర్లో టీడీఎల్పీ సమావేశం మంగళవారం జరిగింది.టీడీఎల్పీ నేతగా అధినేత నారా చంద్రబాబునాయుడు. పేరును పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ప్రతిపాదించారు. అనంతరం శాసనసభ పక్ష నేతగా నారా చంద్రబాబునాయుడు పేరును జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడలో నారా లోకేష్‌ని మైలవరం శాసనసభ్యు లు వసంత వెంకట కృష్ణప్రసాదు కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మిశెట్టినీ కలిసిన పోలిశెట్టి

ఇబ్రహీంపట్నం, సూర్య వాస్తవం: విజయవాడ నగర కూటమి అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించిన అన్నయ్య జనసేన పార్టీ విజయవాడ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త అమ్మిశెట్టి వాసుని వారి కార్యాలయంలో జనసేన పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు తుమ్మలపాలెం ఎంపీటీసీ సభ్యులు పోలిశెట్టి తేజ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియచేసారు.



# శునకాలు[ కుక్కలు] అంటే ఆమెకు ఎంతో ప్రేమ

## శునకాల కోసం లక్షలు ఖర్చుపెట్టి షెడ్ల నిర్మాణం : చిరుద్యోగి ఆలూరు రమణమ్మ..

కడప సూర్య వాస్తవం :గత 15 సంవత్సరాలుగా శునకాలు( వీధి కుక్కలు) వాటికోసం తన దగ్గర ఉన్న భోజనం బిస్కెట్లు ఇతర ఆహార పదార్థాలు వాటికి అందివ్వడం వాటితో ఉల్లాసంగా ఉంటూ గడుపుతున్న ఒక చిరుద్యోగి ఆలూరు రమణమ్మ ఈమె భర్త ఆలూరు నరసింహులు జిల్లా పరిషత్ లోని ఆర్డబ్ల్యూఎస్ శాఖలో పనిచేస్తూ మృతి చెందడంతో భర్త ఉద్యోగాన్ని అధికారులు ఆలూరు రమణమ్మకు ఇచ్చి అటెండర్ గా నియమించారు, ఉద్యోగం చేస్తూనే ఆమె శునకాలు (కుక్కలు)"పై మమ కారం పెంచుకున్నారు. చుట్టూ పక్కల ఉన్న శునకాలను దగ్గరకు తీసుకొని వాటి ఆల్లనా పాలనా చూసుకుంటూ వాటికి తాను తెచ్చిన ఆహార పదార్థాలను వాటికి అందించడం జరుగుతున్నది. అలాగే ఇంటి దగ్గర కూడా శునకాలను చేరదీస్తూ వాటికి అన్నం వడ్డించదమే కాకుండా వాటికి బిస్కట్లు,వివిధ ఆహార పదార్థాలు అందిస్తూన్నది, మూగజీవాల సంరక్షణకొరకు ఆమె ఒక కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో కడప నగరం లోని మీ సేవలో , 2021లో , కేరింగ్









హెూం డ్స్ ఫౌండేషన్ అనిమల్స్, రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేసుకుంది, ఈ మేరకు ప్రభుత్వ అనుమతి కూడా పొందింది, దీంతో సంస్థలో చైర్మన్ గా ఆలూరు హేమచంద్ర కుమార్ తో పాటు ఏడు మంది సభ్యులు ఏర్పాటు చేసుకున్నారు, దీంతో ఏడాది కిందట చెన్నూరు మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కమలాపురం - కడప జాతీయ రహదారి ప్రక్కన దుగ్గనపల్లి రెవెన్యూ పొలంలో రైతు రామచంద్రారెడ్డి దగ్గర నుంచి మూడు సంవత్సరాలకు ఎకరా 30 సెంట్లు భూమిని కౌలుకు తీసుకొని శునకాల కోసం షెడ్లు, ఏర్పాటుచేసి, దానికి చుట్టూ ముళ్లకంచ త్రాగునీటి తొట్లు ఏర్పాటు చేసింది, ప్రస్తుతం 60 కి పైగా సునకాలను షెడ్లలో పెట్టి వాటికి ఆహార పదార్థాలు అన్ని ఇచ్చేందుకు ఒక సంరక్షకుని ఏర్పాటు చేసింది, ఇప్పటివరకు వాటి సంరక్షణ కొరకు 6 లక్షల వరకు ఆమె తన సొంత నిధులను ఖర్చు చేసినట్లు నిర్వాహకురాలు ఆలూరు రమణమ్మ తెలిపారు, ఇంటిదగ్గర ఆఫీస్ దగ్గర మూగజీవాల సంరక్షణ కేంద్రం దగ్గర రమణమ్మ కనపడగానే శునకాలు తోక తిప్పుతూ ఆనందం పట్టలేక గంతులు వేస్తూ ఆమె చుట్టూ చేరడం జరుగుతుంది,ముగజీవాలు ఏవి కనిపించినా వాటిని దగ్గరకి తీర్చుకొని హక్కున చేర్చుకుంటుంది, సునకాలు అంటేనే భయపడుతున్న ఈ రోజుల్లో వాటిని దగ్గరికి తీసుకోవడం వాటిని సంరక్షిడం,అలాగే వాటికి జబ్బులు చేసిన వాటికి ప్రథమ చికిత్స చేయడంతో పాటు,వాటిని మెరుగైన చికిత్స నిమిత్తం వాటినీ పశువైద్య శాలకు తీసుకు వెళ్లేందు బాడుగ వాహనాలను మాట్లాడుకునివాటికి చికిత్స చేయించడమే కాకుండా దగ్గరుండి వాటి ఆరోగ్యాలను చూసుకుంటుంది. సొంతవారినే చూసుకోని ఈరోజుల్లో శునకాలపై ఆమె చూపిస్తున్న ఆదరణకు పలువురు ఆమెను అభినందిస్తున్నారు, తన జీతంలోనే శునకాలకు బిస్కెట్లు ,అన్నము, మాంసము, ఇతర పదార్థాలు వాటికి అందించి చేరదీస్తున్నది. సునకాలకు రోగాలు వస్తే పశువైద్య సిబ్బందిని పిలిచి వైద్యం చేయిస్తుంది, తన సొంత డబ్బులతో ఇదంతా చేస్తున్న ఆమె ఇద్దరు పిల్లలు ఆమెను ఏమి అనకపోగా వారు కూడా ఆమెకు చేదోడు వాదోడుగా ఉంటూ శునకాలను చూసుకోవడం జరుగుతుంది, ప్రస్తుతం మూగజీవాల సంరక్షణ కేంద్రం వద్ద త్రాగునీటి సదుపాయం లేకపోవడంతో ట్యాంకర్ల ద్వారా శునకాలకు నీటిని తెప్పిస్తున్నది, అలాగే ఆమె శునకాల కోసం రెండు ఎకరాలు స్థలం కేటాయించాలని స్పందనలో చాలాసార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపింది , స్థలం కేటాయిస్తే అన్ని రకాల మూగజీవులను సంరక్షించే బాధ్యత తీసుకుంటానని ఆమె అంటున్నారు, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మూగజీవాల సంరక్షణ కొరకు తమ వంతు సహాయం చేస్తారని, మూగజీవాల తాగునీటి కొరకు, అలాగే అవసరాల కొరకు ఒక బోర్ అవసరమని, అదేవిధంగా సునకాలను వైద్య చికిత్స కొరకు ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ఏదైనా వాహనం దాతలు ఇచ్చి ఆదుకుంటారని, ఎవరైనా మూగజీవాలకు ఆర్థిక సహాయం చేస్తారని ఆర్థిక సాయం చేసేవారు ఆలూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు. కడప. అకౌంట్ నెంబర్ 91 16 43 40432. ఫోన్ పే నెంబర్. 97 0 3 16 74 24. మూగజీవాల సంరక్షణ కోసం తమ వంతు అందరూ చేయూతనివ్వాలని రమణమ్మ కోరుకుంటున్నది..

## గవర్నర్ కు కలిసిన కూటమి నేతలు

విజయవాడ జూన్ 11 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ తో కూటమి నేతలు భేటీ అయ్యారు. ఎన్డీఏ కూటమి పక్ష నేతగా చంద్రబాబు నాయుడును ఎన్నుకున్నామని గవర్నర్ కు తెలియజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరారు. మూడు పార్టీలకు చెందిన శాసనసభ్యులు ఏకగ్రీవంగా శాసనసభ పక్ష నేతగా చంద్రబాబును ఎన్నుకున్నట్లు వివరించారు. గవర్నర్ ను కలిసిన వారిలో టీడీపీ తరుపున అచ్చెన్నాయుడు, జనసేన నుంచి నాదెండ్ల మనోహర్, బీజేపీ నుంచి పురంద్రీశ్వరి ఉన్నారు.

## చంద్రబాబు ప్రమాణం

### స్పెషల్ గెస్ట్ గా చిరంజీవి

విజయవాడ,జూన్ 11 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు బుధవారం ఉదయం ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు అయ్యే గెస్టల లిస్ట్ భారీగానే ఉంది. వీరిలో మెగాస్టార్ చిరంజీవి ఒకరు. మెగాస్టార్‌తోపాటు ఆయన ఫ్యామిలీ మెంబర్స్ కూడా ప్రమాణ స్వీకరోత్సవానికి హాజరుకానున్నట్టు తెలుస్తోంది.చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ప్రత్యేక అతిథి హోదాలో మెగాస్టార్ చిరంజీవి హాజరుకానున్నారు. సాయంత్రం హైదరాబాద్‌లో ప్రత్యేక విమానంలో బయల్దేరి విజయవాడ చేరుకుంటారు. అక్కడ రాత్రి బస చేసి ఉదయం కార్యక్రమానికి హాజరవుతారు. ఆయనతోపాటు ఫ్యామిలీ మెంబర్స్ కూడా కార్యక్రమంలో పాల్గొంటారని సమాచారం ఉంది. ఇప్పటికే గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ టూర్ కన్ఫామ్ అయింది. ఆయన కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని తెలిసింది. ఇప్పుడు మెగాస్టార్ కూడా రానున్న వేళ... ప్రమాణస్వీకారోత్సవంలో మెగా ఫ్యామిలీ సందడి కనిపించనుంది. ఇదే వేదికపై మంత్రిగా పవన్ కల్యాణ్ ప్రమాణం చేయనున్నారు. అందుకోసం మెగా ఫ్యామిలీ మొత్తం తరలి వెళ్తోంది. టీడీపీ, జనసేన శ్రేణులు, మెగా ఫ్యామిలీ అభిమానులు గన్నవరంలో జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకానున్నారు.నాల్గోసారి సీఎంగా టీడీపీ అధినేత చంద్రబాబు ఉదయం 11.27 నిమిషాలకు గన్నవరానికి సమీపంలో ఉన్న కేసరపల్లిలో ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఇతర కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల సీఎంలు కూడా హాజరుకానున్నారు. వీళ్లతోపా వివిధ రంగాల ప్రముఖులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, క్రీడారంగ ప్రముఖులు రానున్నారు. అతిథుల జాబితా భారీగా ఉండటంతో ఆ స్థాయిలో భద్రతా చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. ఎక్కడా వచ్చిన అతిథులకు, హాజరయ్యే ప్రజలకు సమస్యలు రాకుండా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 12 ఎకరాల్లో చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి సిద్ధం చేస్తున్నారు. సాయంత్రానికి ఏర్పాట్లు పూర్తి అయిన తర్వాత భద్రతా దళాల చేతిలోకి ఆ ప్రాంతమంతా వెళ్లిపోనుంది.

## 17 నుంచి ఏపీ అసెంబ్లీ

విజయవాడ,జూన్ 11 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ) ఏర్పడిన నేపథ్యంలో ఈనెల 17వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. మొత్తం నాలుగురోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. మొదటిరోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం జరుగుతుంది. రెండో రోజు స్పీకర్ ఎన్నిక జరగనుంది. ఎన్నికల హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం ఉపసంహరణ బిల్లు అసెంబ్లీలో పెట్టి ఆమోదించే అవకాశం ఉందని టీడీపీ వర్గాలు తెలిపాయి.

## బాలరాజు పల్లెలో పంచమ వార్షి కోత్సవములు

కాశి నాయన, సూర్య వాస్తవం: కడప జిల్లా శ్రీ అవధూత కాశి నాయన మండలంలో నీబాలరాజు పల్లెగ్రామంలోనేటి నుండి రెండు రోజుల పాటు బుధ, గురు వారాలలో 12, 13తేదీలలో శ్రీ మధ్ గణపతి, పోలేరమ్మ, సీతా లక్ష్మణ,హనుమత్సమేత, రామచంద్రుల వారి పంచమ వార్షి కోత్సవ ఉత్సవములు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో 12బుధవారం ఉదయం 9.30గంటల నుండి 1.00గంటవరకు పూజాకార్యక్రమాలు, మధ్యహ్నం 1.00గంట నుండి తీర్థ ప్రసాదాలు, అంకురారోహణ,మత్సంగ్రహనము, అగ్ని ప్రతిష్ట, కుం కుమార్చన, తీర్థ ప్రసాదవినియోగము లుసాయంత్రం 4.00గంటలకు కలసపాడు కోలాట గురువు కా తా సురేంద్ర నాధ రెడ్డి ఆధ్వర్యంలో బాలరాజు పల్లె వారిచే కోలాటం నిర్వహిం చ బడును.13గురువారం ఉదయం 8.00గంటల నుండి రాత్రి 10.00గంటల వరకు అవాహిత శాంతి హెూమములు, రాత్రి పది గంటలకు స్వాములవారి కళ్యాణ మహెూత్సవం రాత్రి 12.00గంటలకు పూర్ణాహుతి కార్య క్రమాలు జరుప నున్నట్లు నిర్వాహకులు తెలిపారు.13గురువారం మధ్యాహ్నం 2.00గంటల నుండి బండ లాగుడు పందాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పందె ములలో పాల్గొను వారు మధ్యాహ్నం 1.00లోపు 800రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించి పేర్లను నమోదు చేసి కొనవలేనని తెలిపారు. బండ లాగుడు పందెంలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 1లక్ష రూపాయలు రెండవ బహుమతి 70వేలు మూడవ బహుమతి 40వేలు నాలుగవ బహుమతి 20వేలు ఐదవ బహుమతి 10వేల రూపాయలు బహుక రించ నున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపారు. సీనియర్ యెద్దు లకు మాత్రమే ప్రవేశం వుంటుందని, నిబంధనలు పాటించవలసి వుందని, తుది నిర్ణయం కమిటీ వారిదే నని తెలిపారు. ఉత్సవాలు జరిగే రెండు రోజులు అన్న సంతర్పణ కార్యక్రమం వుంటుందని, భక్తాదు లెల్లరుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ గ్రామ పెద్దలు తెలిపారు.

## పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం సమిష్టిగా పని చేద్దాం : జిల్లా ఎస్పీ గౌతమిసాలి




అనంతపురం క్రైమ్ ( సూర్య వాస్తవం) : జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం సమిష్టిగా పని చేద్దామని జిల్లా ఎస్పీ గౌతమిసాలి సూచించారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ గారు పోలీసు అధికారులతో వెల్ఫేర్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష చేశారు. ఆరోగ్యం, విద్య, విధులు, తదితర అంశాల పరంగా చేపట్టాల్సిన సంక్షేమ చర్యలను అందర్ని సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి శంకర్, బి సూపరింటెండెంట్ ప్రసాద్, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఎస్పీ గారు పరిశీలించారు. పోలీస్ పెట్రోల్ బంకు, జిమ్, నర్సరీ, సిపిసి క్యాంటీన్, మహిళా బ్యారక్, శ్రీ కోదండ రామాలయం, కళ్యాణ మండపం, దర్గా, షాదీ ఖానా, చర్చి, ఇండోర్ స్టేడియం మరియు పోలీస్ కాంప్లెక్స్ లోని డార్మెటరీ, కన్వెన్సన్ హాలులను సందర్శించి అవి ఎలా అమలవుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.



## కష్టాలు పడ్డాం సంతోషాన్ని చూద్దాం




గుంతకల్లు.ప్రతినిధి సూర్య వాస్తవం : నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడ్డాము కేసులు మోసాము అధికారం వచ్చింది కదా సంబరాలు చేసుకుందామని గుంతకల్లు నియోజవర్గ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు పామిడి మండల పరిధిలో ఉన్నటువంటి తెలుగు తమ్ముళ్లు మన స్వీకారం చూడ్డానికి బయలుదేరుతున్నామని హర్షం వ్యక్తం చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం నాయకులపై లేనిపోని కేసులు పెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్బందులు పడ్డాము ఐదు సంవత్సరాల తర్వాత పండుగ వాతావరణం నెలకొంది ఈ సంతోషానికి ముఖ్య అతిథులుగా కార్యకర్తల రావాలని చెప్పడంతో చాలా హర్ష వ్యక్తం చేస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వడ్డే ఆనందు సుదర్శన్ రాజేష్ నాయక్ రంగస్వామి యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కూటమి శాసనసభ పక్ష సమావేశంలో అరుదైన ఘటన

### నాడు దగ్గుపాటి...నేడు దగ్గుపాటి

అమరావతి జూన్ 11 (సూర్య వాస్తవం) : కూటమి శాసనసభ పక్ష సమావేశంలో అరుదైన ఘటన చోటు చేసుకుంది. 1995లో తొలిసారి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. ఆ సమయంలో తెలుగుదేశం శాసనసభ పక్ష సమావేశంలో తొలిసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు పేరును దగ్గుబాటి వెంకటేశ్వర రావు ప్రతిపాదించారు. 29 ఏళ్ల తర్వాత జరిగిన కూటమి శాసనసభ పక్ష సమావేశం లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు పేరును దగ్గుబాటి వెంకటేశ్వరరావు సతీమణి, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి బలపరిచారు. 95 నాటి పరిణామాలను మరోసారి టీడీపీ నేతలు గుర్తుచేసుకుంటున్నారు.

## అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో

### - ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి, జూన్ 11 (సూర్య వాస్తవం) : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో జూన్ 17 నుండి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉదయం 8 నుండి 10.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 11 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ప్రధాన అర్చకులు సూర్యకుమార్ ఆచార్యులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివ, అర్చక బృందం పాల్గొన్నారు.

## కార్పస్ ఫండ్ రూ. 50 వేల చెక్కు

జగిత్యాల, జూన్ 11 (సూర్య వాస్తవం) : జగిత్యాల జిల్లా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబానికి జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కార్పస్ ఫండ్ కింద మంజూరు కాబడిన 50 వేలు రూపాయల చెక్కును ఆంజనేయులు భార్యకు అందజేశారు..మృతుడు ఆంజనేయులు కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సత్యం,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## భక్తిసాగరంలో ముంచెత్తిన అయోధ్యకాండ అఖండ పారాయణం



తిరుమల జూన్ 11 (సూర్య వాస్తవం) :లోక కల్యాణం కోసం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై మంగళవారం ఉదయం జరిగిన 11వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తింది. ఉదయం 7 నుండి 9 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేసింది.అయోధ్యకాండలోని 40 నుండి 44వ సర్గ వరకు మొత్తం నాలుగు సర్గల్లో 159 శ్లోకాలు, యోగవాశిష్టం మరియు ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 184 శ్లోకాలను పారాయణం చేశారు. దర్మగిరి వేద పాఠశాల పండితులు డా. రామానుజాచార్యులు, అనంత గోపాలకృష్ణ, డా. మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్ర పండితులు పాల్గొన్నారు.

# అక్షరాలతో లక్షల వ్యాపారమా?

- లక్షల ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు
- పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మడం
- ఆధారాలతో సహా అందచేసిన పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు
- అనుమతులు లేని కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలి
- ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం దగ్గర ధర్నా






అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అనుమతులు లేకుండా నడుపుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనమల నరేష్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి వివిఎన్ఐవి రాష్ట్ర కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు క్లోజ్ అని బోర్డులు ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వానిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేర్లతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలు తుంగలో తొక్కుతూ తరగతికి 11వేల నుంచి 15000 వరకు పుస్తకాలతో వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు రెండు మూడు బ్రాంచ్లకు పర్మిషన్ తెచ్చుకొని ఏడు ఎనిమిది బ్రాంచ్లో నడుపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు కనీసం ఆ విద్యా సంస్థల పైన కన్నెత్తి కూడా చూడడం లేదని పేర్కొన్నారు.. సీబీఎస్సీ పేరుతో అనుమతులు లేకుండా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన వాటి పైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.. కార్పొరేట్ విద్యాసంస్థలలో వివిధ రకాల కోర్సుల పేర్లతో టెక్నో ఒలంపియాడ్ సి బ్యాచ్ ఐకాన్ ఐపిఎల్ అంటూ వివిధ రకాల పేర్లు ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క కోర్స్ కు ఒక్కొక్క ఫీజుతో లక్షల దోపిడీ చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన అక్రమంగా పాఠ్యపుస్తకాల అమ్ముతున్న విద్యాసంస్థల పైన అనుమతులు లేకుండా సీబీఎస్ఈ పేరుతో నడుపుతున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోకపోతే ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఓబులేష్ మంజు ఉమామహేష్ వంశీ హరికృష్ణ విశ్వనాథ్ హర్ష రారాజు విశ్వనాథ్ ఆనంద్ పవన్ కార్తిక్ హుసేన్ అరుణ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు చేయకుంటే

- బిజెపి ప్రజా ప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తాం!
- ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర




అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : జూన్ 4 న మంగళవారం విడుదలైన నీట్ యూజీ 2024 ఫలితాలు తప్పుల తడకగా ఉన్నాయనీ. 67 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకును సాధించారని నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (ఎన్.టి.ఎ) ప్రకటించింది. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర అర్ధనగ్నం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ దీనిలో 8 మంది విద్యార్థులు ఒకే సెంటర్కు చెందిన వాళ్లు ఉండడం గమనార్హం. అదేవిధంగా పరీక్షలో కొంతమంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్ పరీక్షలో ప్రతి సరైన సమాధానానికి నాలుగు మార్కులు, అదేవిధంగా తప్పుడు సమాధానికి ఒక నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది. 720 పూర్తి మార్కులు సాధించిన విద్యార్థులు 68 మంది ఉన్నప్పుడు దాని తర్వాత వచ్చే ర్యాంకుల విద్యార్థులు వారి పూర్తి స్కోరు ఒక ప్రశ్నకు సమాధానం అసలే ఇవ్వకపోతే 716 మార్కులు సాధించి ఉండాలి. లేదా ఒక ప్రశ్నకు తప్పుడు సమాధానం ఇస్తే 715 మార్కులు వచ్చి ఉండాలి. కానీ తర్వాతి ర్యాంకులలో వచ్చిన విద్యార్థులు 719, 718 మార్కులు సాధించారని ఎన్.టి.ఎ ప్రకటించిన ఫలితాలలో వెల్లడవుతుంది. అంటే మార్కుల ప్రకటనలో ఎన్.టి.ఎ డొల్లతనాన్ని తెలియజేస్తుంది. పరీక్ష నిర్వహణ సమయంలో సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్కులను కల్పిస్తామని అందుకే 719, 718 మార్కులు కూడా రావచ్చు అని ఎన్.టి.ఎ ప్రకటించింది. కానీ దేని ఆధారంగా, ఏ మెథడ్ను ఉపయోగించి గ్రేస్ మార్కులు ఇచ్చారో స్పష్టత లేదు దేశవ్యాప్తంగా విద్యార్థులు నేడు ఒకే సెంటర్ నుండి 68 మంది టాపర్లు ఎందుకు ఉన్నారు, పాట్నా, గుజరాత్ ఇంకా అనేక ప్రాంతాల్లో పేపర్ లీక్ అయిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారు. ఇది భారతదేశంలో జరిగిన అతిపెద్ద పరీక్ష స్కామ్ మారింది. ఈ స్కామ్ వల్ల డాక్టర్ చదువుదామనే లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. ఎన్.టి.ఎ నిర్వహించిన అన్ని పరీక్షలు ఇలాగే ఉంటున్నాయి. గత సంవత్సరం సి.యు.ఈ.టి పీ.జీ ప్రవేశాల ప్రక్రియలో కూడా ఎన్.టి.ఎ ఇలానే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించింది. దేశంలో వివిధ యూనివర్సిటీలకు ఒకే పరీక్ష విధానం పెట్టడం సరైనది కాదు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వివిధ పరీక్షలను సెంట్రలైజేషన్ చేస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఎ)ను తీసుకొచ్చింది. ఇది నూతన జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం ప్రవేశ పరీక్షలన్నీ సెంట్రలైజేషన్ చేయడంలో భాగం. దీని ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే.దేశవ్యాప్తంగా వస్తున్న విద్యార్థుల ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని పరీక్షను వెంటనే రద్దుచేసి తిరిగి నిర్వహించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం పిఎస్యు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. లేనిపక్షంలో నూతనంగా ఎన్నికైన ఆంధ్ర ప్రదేశ్ బిజెపి ఎం.పి, కేంద్ర మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ అధ్యక్షులు నందకిషోర్ నాయకులు మోహిత్, చంద్ర, రవి, తదితరులు పాల్గొన్నారు.

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

# రాయలసీమ
## కడప, అనంతపురం, చిత్తూరు

## నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ ఆఫీసర్స్ సంఘం సభ్యులు పెద్దయ్య



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : మంగళవారం నాడు ఉండవల్లిలోని క్యాంప్ ఆఫీస్‌లో 14వ బెటాలియన్ ప్రెసిడెంట్, రాష్ట్ర పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ సంఘం సభ్యుడు పెద్దయ్యా నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దయ్య మాట్లాడుతూ పోలీసు సమస్యలు , ఆర్థిక ప్రయోజనాలు పరిష్కారం చెయ్యాలని కోరారు.

## ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోండి



పామిడి సూర్య వాస్తవం న్యూస్ : మండల పరిధిలో ఉన్నటువంటి ఆదర్శ పాఠశాల నందు ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ప్రకటన విడుదల చేశారు ఏడవ తరగతి జనరల్ ఒక సీటు ఎనిమిదో తరగతికి నాలుగు సీట్లు తొమ్మిదవ తరగతికి ఒక సీటు ఈ సీట్లు ఖాళీ ఉన్నది ఎవరైనా ఆసక్తి ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ అరుణ ప్రకటన విడుదల చేశారు పరీక్షల్ల. ఈనెల.12..17.19. ఈ తారీకులలో పరీక్ష నిర్వహించబడును.ప్రతిభ కనబరిచిన వారికి సీటు సీట్లు కేటాయిస్తామని తెలియజేశారు

## నివాళులర్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్ గౌడ్

గుంతకల్లు ప్రతినిధి( సూర్య వాస్తవం ): గుంతకల్లు మండలం ఓబులాపురం గ్రామ టిడిపి మాజీ సర్పంచ్ ఎం నరసింహులు మంగళవారం తెల్లవారుజామున మరణించారు విషయం తెలుసుకున్న గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జితేందర్ గౌడ్ గుత్తి పట్టణంలో ఎం నరసింహులు స్వగృహానికి వెళ్లి నివాళులు అర్పించారు అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం ఎనలేని సేవలు చేసిన ఎం నరసింహులు పార్టీకి తీరని లో టన్నారు ఆ కుటుంబ సభ్యులకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో రవిశంకర్ గౌడ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన రామ్మోహన్ రెడ్డి

## -రిటైర్డ్ డిప్యూటీ డీఈవో నాగ మునిరెడ్డి




సింహాద్రిపురం, సూర్య వాస్తవం : విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తి పప్పు రామ మోహన్ రెడ్డి అని రిటైర్డ్ డిప్యూటీ డీఈవో నాగ ముని రెడ్డి ప్రశంసించారు. మంగళవారం మండల కేంద్రమైన సింహాద్రి దిపురంలోని వైయస్ రాజారెడ్డి జూనియర్ కళాశాలలో పదవి విరమణ సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సర్వ సాధారణమన్నారు. అయితే విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందాలన్నారు. అప్పుడే పనిచేసే వ్యక్తికి సంతోషదాయకంగా ఉంటుందన్నారు. సింహాద్రిపురం ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ రామ్మోహన్ రెడ్డి బి .చెర్లోపల్లి లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ గ్రామస్తులతో పాటు మండలంలోని ఉపాధ్యాయులలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అనంతరం సన్మాన గ్రహీత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో అందరి సహకారంతో తాను ఎక్కడ పని చేసినా ఆ పాఠశాల అభ్యున్నతికి, విద్యార్థుల ఉన్నత స్థాయి ఎదగడానికి తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయుడు పప్పు , రాములు, రామ్మోహన్ రెడ్డి, వెంకట లక్ష్మమ్మ దంపతులను దుశ్యాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు బండి విశ్వనాథరెడ్డి, కొండాపురం, చింతకొమ్మదిన్నె ఎంఈఓ లు ఓబులేసు, వెంకట్రాంరెడ్డి, ఎంఈఓ 2 శారద, సింహాద్రిపురం శ్రీ సంగమేశ్వర పాఠశాల వ్యవస్థాపక సభ్యులు ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు నిత్యావసర సరుకుల వితరణ

- వికలాంగుల సేవయే - విశ్వ మానవ సేవ
- వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ సోమశేఖర్ రెడ్డి



పులివెందుల అర్బన్, సూర్య వాస్తవం : తెలంగాణలోని సైబరాబాద్ కమిషనర్ గా పనిచేసి, ప్రస్తుతం టిఎస్ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న విశ్వనాథ్ చెన్నప్ప సజ్జనార్ తన తల్లిదండ్రుల స్మారకార్థం పులివెందుల పట్టణం పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో హెలెన్ కెల్లర్ స్మారకోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో సంఘమిత్ర సేవా సంస్థ అధ్యక్షులు సిరాజుద్దీన్, సోమశేఖర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజుల్లా తదితరుల చేతుల మీదుగా 30 మంది నిరుపేద వికలాంగుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అంతకు మునుపు అంధ బధిర దివ్యాంగుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తదనంతరం పులివెందుల ప్రాంతానికి చెందిన వ్యక్తిగా, ప్రస్తుతం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డిఎస్పీగా పనిచేస్తున్న నారాయణస్వామిరెడ్డి తన మాతృమూర్తి వెంకటలక్ష్మమ్మ వర్ధంతి సందర్భంగా వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. అంతకుమునుపు దివంగత వెంకటలక్షుమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించి, ఆమె పవిత్ర ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సోమశేఖర్ రెడ్డి, సిరాజుద్దీన్, హాఫీజుల్లాలను ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ కార్యవర్గ సభ్యులు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పులివెందుల పట్టణం రోటరీపురానికి చెందిన వల్లెపురోజా అనే అంధురాలైన తల్లిదండ్రులలేని అనాధ విద్యార్థినికి బిఈడి విద్య కొరకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని సోమశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, గంగాధర్ రెడ్డి, బషీర్, జగదీష్, రాజు, దేవిడ్ తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

# మీ సేవలు పోలీస్ శాఖ ఎప్పటికీ మరువదు

## –పోలీసు సిబ్బంది పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ గౌతమిసా



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : సుదీర్ఘంగా పనిచేసి ప్రజలకు మీరు అందించిన సేవలు పోలీసుశాఖ ఎన్నటికీ మరువదని జిల్లా ఎస్పీ గౌతమిసాలి పేర్కొన్నారు. జిల్లాలో ఇటీవల 9 మంది పదవీ విరమణ చేశారు. వీరిలో మంగళవారం నాడు ఏడుగురికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సన్మానం చేశారు. పదవీ విరమణ పొందిన ఎస్సై వెంకటాచలపతి, ఏఎస్సైలు నాగరాజు, సయ్యద్ ఇబ్రహీం, జనార్ధన్, ఏఆర్ఎస్సై ఖాదర్ బాషా, శంకర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ గౌస్ పీరాల దంపతులను ఎస్పీ పూలమాలలు, సాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా ... పదవీ విరమణ చేసిన సిబ్బంది క్షేమ సమాచారాలు అడగటంతో పాటు పిల్లలు ఎంత మంది, వారి ఏమి చేస్తున్నారు, తదితర వివరాలు తెలుసుకున్నారు. పదవీ విరమణ అనేది అందరికీ తప్పదని...ఎలాంటి రిమార్క్స్ లేకుండా నాలుగు దశాబ్దాలు పని చేయడం విశేషమని ఎస్పీ అభినందించారు. శేష జీవితం సుఖసంతోషాలతో గడపండి... ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫెన్షన్ ద్వారా వచ్చే సొమ్ముతో మీ అవసరాలకు ఖర్చు పెట్టుకోవాలన్నారు. మీకు ఇంకా ప్రభుత్వం నుండీ అందాల్సిన ప్రయోజనాలు గానీ, పెన్షన్ విషయంలో గానీ ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కర్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, ఆర్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, జాఫర్, గాండ్ల హరినాథ్, శ్రీనివాసులనాయుడు, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ షాక్ తో ఇద్దరు మృతి





ఒంటిమిట్ట , సూర్య వాస్తవం: ఒంటిమిట్ట మండలం ఇబ్రహీంపేట గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో కోనేటి గంగమ్మ (73), పేరూరు కొండయ్య (47) లు మరణించారు. గ్రామస్థుల సమాచారం మేరకు కోనేటి గంగమ్మ తన ఇంటిలోని ఫ్రిజ్ ను తెరవగా కరెంట్ షాక్ తగలడంతో కేకలు వేసింది. పొలం నుంచి ఇంటికి వెళ్తున్న పేరూరు కొండయ్య అరుపులు విని ఇంటిలోకి వెళ్ళి కరెంట్ షాక్ తగిలిన ఆమెను రక్షించబోయి తాను కూడా కరెంట్ షాక్ కు గురయ్యాడు. ఈ మేరకు అతన్ని ఒంటిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పేరూరు కొండయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని వారి ఇంటి యందు ఫ్రిజ్ కు కరెంట్ సప్లై కావడంతో ప్రమాదం జరిగినట్లు ధ్రువీకరించారు. విద్యుత్ అధికారులకు కరెంటు సప్లై అవుతుందని సమాచారం ఇచ్చినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు స్పందించకపోవడం వల్లే ప్రమాదం వాటిలినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమాచారం తెలుసుకున్న గంగ పేరూరు సర్పంచ్ కొండ్ల ఓబుల్ రెడ్డి బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించడం జరిగిన వారు మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన తెలిపారు.

# భారీగా బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు జన సైనికులు





గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం : ఎన్నో సంవత్సరాలుగా వేచి చూసిన దినోత్సవం నేడు జరుగుతున్నందున గుంతకల్ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు జనసైనికులు భారీగా బయలుదేరి ప్రమాణ స్వీకారానికి వెళ్లారు అనంతరం తెలుగు తమ్ముళ్లు జనసైనికులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి అభివృద్ధి చేయలేక ఉన్న సమయాన్ని అంత కేసులు కోసం ఉపయోగించుకొని రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని ఉద్దేశం తోనే తెలుగు రాష్ట్ర ప్రజలు గతంలో ఏ పార్టీకి ఇవ్వలేని మెజార్టీని అందించారు అందుకోసమే రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల ప్రజలు సంతోషంగా పరిపాలన అందిస్తారని ఉద్దేశంతో కూటమికి జై కొట్టారని ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చాలి

- ప్రమాణస్వీకారం చేస్తున్న చంద్రబాబుకు ప్రత్యేక శుభాకాంక్షలు
- పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ధ్రువకుమార్ రెడ్డి



వేంపల్లి ప్రతినిధి, సూర్య వాస్తవం: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపడుతున్న నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు తెలియజేస్తూ నేడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయ బోతున్న నారా చంద్రబాబు నాయుడు కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ , ప్రత్యేక హోదా కోసం ,విభజన హామీల కోసం మోడి మీద యుద్ధం చేసి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చిన మీరు, మరలా ఏ హామీ తో ఎన్డీఏ కి మద్దతు ఇస్తున్నారో, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకూ, చెప్ప వలసిన బాధ్యత, మీ మీద వుంది, లేని పక్షంలో లో రాబోవు రోజుల్లో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ,ఏపీసీసీ మీడియా ఛైర్మెన్ నర్రెడ్డి తులసి రెడ్డి,మాజీ ఏపీసీసీ అధ్యక్షు లు డాక్టర్.సాకే. శైలజానాథ్ మరియు ఏపీసీసీ పెద్దల ఆద్వర్యం లోకాంగ్రెస్ పార్టీ తరపున, మేము పోరాటం చేయవలసిన అవసరం వస్తుందన్నారు.ఏది ఏమైనా మరల అంధ్రప్రదేశ్ ప్రజలకు కూటమి మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలని. పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి తెలియజేశారు.

# బిజెపి కడప జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



పులివెందుల రూరల్ , సూర్య వాస్తవం : పులివెందుల పట్టణంలో కడప జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి జన్మదిన వేడుకలు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమాల్లో భాగంగా బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు బిజెపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ భాను ప్రకాష్ , పులివెందుల అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర్ రెడ్డి , స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నవీన్ , బిజెపి శ్రేణులు కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శశిభూషణ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి జన్మదినం వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవలు అందించే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు శశిభూషణ్ రెడ్డి పై అభిమానాన్ని చాటుకుంటూ మా రాజకీయ గురువర్యులు ప్రతి ఒక్కరికి సుపరిచితుడు, ఆప్తుడు ,కార్యకర్తలకు ప్రజలకి నిత్యం వెన్నంటూ ఉ ండే ధైర్యం బిజెపి కడప జిల్లా అధ్యక్షులు వంగల . శశిభూషణ్ రెడ్డి అని పేర్కొంటూ మరోసారి అన్న జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లపురెడ్డిపల్లెలో మలేరియా మాసోత్సవం

## –వైద్య అధికారి బాలాజీ




పులివెందుల రూరల్, సూర్య వాస్తవం : పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం మలేరియా మాసోత్సవం నిర్వహించడమైనది ఈ సందర్భంగా నల్లపురెడ్డిపల్లె వైద్యాధికారి డాక్టర్: బాలాజీ మాట్లడుతూ దోమ పుట్టుకను నివారించాలి. దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి ప్రమాదకరమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. ముఖ్యంగా దోమల వ్యాప్తిని నివారిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు,దోమల నివారణకు ప్రతి శుక్రవారము డ్రైడే ఫ్రైడైగా నిర్ధారించి వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్ళి ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్త చెదరాలను తొలగింపజేయడంతో పాటు మొక్కలు, నీటి కుండీలు, రుబ్బు రోళ్ల లో ఉన్న నీటిని నిల్వలను తొలగింపచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. దోమ వ్యాప్తి నివారణలో భాగంగా కదలిక లేని నీటి నిల్వలపై దోమలు గుడ్లు పెట్టి 8 నుండి 10 రోజుల లోపు దోమగా రూపాంతరం చెందుతుందని ప్రజలకూ వివరిస్తున్నారు. అని డాక్టర్: బాలాజీ అన్నాను. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య, , సూపర్ వైజర్ జగదీష్ ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ అరోగ్య కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరినీ కలిసిన ముక్కా కుటుంబ సభ్యులు : జనసేన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్



రైల్వే కోడూరు సూర్య వాస్తవం: ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, నూతన ముఖ్యమంత్రి నారా సతీమణి భువనేశ్వరి ని వారి నివాసంలో ముక్కా రూపానందరెడ్డి, ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మి,రైల్వే కోడూరు జనసేన తాజా ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్లు ఆమెను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం సందర్భంగా భువనేశ్వర్కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి , కేకే చౌదరి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి అభినందనలు – పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట టౌన్ , సూర్య వాస్తవం : ఢిల్లీలోని వారి కార్యాలయంలో తెలంగాణ కరీంనగర్ నుండి ఎంపీగా గెలిచి కేంద్ర క్యాబినెట్లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బండి సంజయ్కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు వారి కార్యాలయం లో కలిసి వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీలో కష్టపడి పనిచేసే కార్యకర్తకు ఎప్పుడు కూడా తగిన గుర్తింపు ఉంటుందని దానికి ఉదాహరణ బండి సంజయ్ కి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా అవకాశం కల్పించడం చాలా శుభ పరిణామం అలాగే వారు గతంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేయడం జరిగింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సమన్వయంతో శాంతి భద్రతల విషయంలో వారు తమ వంతు పాత్ర చక్కగా నిర్వర్తించాలని వారు తెలియజేశారు.

# ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ప్రభుత్వ వైద్యాధికారులు




దువ్వూరు, సూర్య వాస్తవం : మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వికసిత, డాక్టర్ హేమలత, డాక్టర్ షేక్ రోషిణి లు పేర్కొన్నారు. మంగళవారం మలేరియా వ్యతిరేక మాసో త్సవం సందర్భంగా మండల కేంద్రమైన దువ్వూరులో స్థానిక వైద్య సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ పి. వికసిత, డాక్టర్ పి. హేమలత, డాక్టర్ షేక్ రోషిణి లుమాట్లాడుతూ ఈ నెల ఒకటో తారీకు నుంచి 30 తేదీ వరకు మలేరియా వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు.ఈ మలేరియా వ్యాధి రాకుండా ఉండాలంటే మనము కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.మన ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాల ని, దోమతెరలు వాడి దోమల బారి నుండి కాపాడుకోవాలని వారు తెలిపారు.అనంతరం సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సమతుల్య సాధనకై మలేరియా వ్యతిరేక పోరాటాన్ని వేగవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.అసలు మొదట గ్రామాలలో దోమలు పుట్టకుండా చూసుకోవాలని చెప్పారు.దోమలు పుట్టకూడదు,దోమలుకుట్టకూడదు. అనే నినాదంతో మనం ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ మేరీసువర్ణ, శాంతకుమారి ,ఏంఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాంజెండర్ల హక్కులు అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం

కడప, సూర్య వాస్తవం: ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప న్యాయ సేవా సదన్, కడప నందు "ట్రాంజెండర్ల హక్కులు, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లింగమార్పిడి వ్యక్తి అంటే పుట్టినప్పుడు ఆ వ్యక్తికి కేటాయించిన లింగంతో అతని లింగం సరిపోలని వ్యక్తి. లింగమార్పిడి వ్యక్తులు అంటే విభిన్న రూపాన్ని, వ్యక్తిగత లక్షణాలు మరియు ప్రవర్తనను కలిగి ఉంటారు. ఇతర లింగాల నుండి భిన్నంగా ఉండటం వలన, లింగమార్పిడి వ్యక్తులు సామాజిక అణచివేతకు గురవుతారు, ఎందుకంటే సమాజం వారి లింగ గుర్తింపును అంగీకరిస్తుంది మరియు వారు వారిపై విధించిన శారీరక హింసకు గురవుతారు. విద్య లేకపోవడం, నిరుద్యోగం, ఇల్లు లేకపోవడం, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల కొరత, నిరాశ, మద్యం దుర్వినియోగం మరియు వారి జీవితాంతం వివక్ష వంటి వాటి నుండి వారు బాధపడుతున్న ప్రధాన సమస్యలు. వారి హక్కులను పరిరక్షించడానికి మరియు వారి సమస్యలను పరిష్కరించడానికి, భారత రాజ్యాంగం వారికి వారి స్వంత హక్కులను అందించింది మరియు గౌరవ సుప్రీంకోర్టు వారికి "థర్డ్ జెండర్" గా గుర్తించబడే హక్కును ఇచ్చింది మరియు వారికి కొన్ని సంక్షేమ చర్యలను అందించింది. భారతదేశంలో, లింగమార్పిడి వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం, 2019 లింగమార్పిడి వ్యక్తుల హక్కులను పరిరక్షిస్తుంది మరియు వారి సంక్షేమం కోసం అందిస్తుంది, వారసత్వపు హక్కు, సెక్షన్ 6, 7, 18, 354, ఉచిత న్యాయ సహాయము, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, వన్ స్టాప్ సెంటర్ విధులు, పారా లీగల్ వాలంటీర్ల విధులు, లీగల్ ఎయిడ్ క్లినిక్ విధులు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ ట్రాంజెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంట్ ఆర్ వి కృష్ణ కిషోర్, అడిషనల్ డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ కడప ఎస్ రవిబాబు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కడప ఆర్ సుభాష్ యాదవ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డిసిఆర్బి కడప సయ్యద్ హసన్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్, దిశా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నస్రిన్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, ట్రాంజెండర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సారిక, ఎన్జీవోలు మరియు ట్రాన్స్ జెండర్స్ లు పాల్గొన్నారు.




# యూనివర్సిటీ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థుల విజయకేతనం







అన్నమయ్య సూర్య వాస్తవం : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ ఎంబీఏ విద్యార్థినీ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ షేక్ మాసుక్ 89.25 % తో మొదటి ర్యాంకు ఎస్. నజీఫ 87.5%తో రెండవ ర్యాంకు మరియు కప్తాల్ గౌసియా 87%తో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, ఎంబీఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

# ఎమ్మార్పీఎస్ కమిటీలోని వారికి పేరు, పేరున ధన్యవాదాలు

## – కేశినేని చిన్ని, కొలికపూడి శ్రీనివాస రావు ల శుభాకాంక్షలు, అభినందలు




తిరువూరు, సూర్య వాస్తవం: ఎమ్మార్పీఎస్ తిరువూరు నియోజకవర్గ కమిటీ స్థానికంగా కేశినేని చిన్ని, కొలిక పూడి శ్రీనివాస రావు లకు మద్దతు నిర్ణయం తీసుకుని నియోజక వర్గ వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకత్వం అన్ని మాదిగ పల్లెలు తిరిగి 10 వేల కర పత్రాలతో ప్రచారం నిర్వహించి వారిని గెలి పించాలని కోరారు. మా నిర్ణయాన్ని గౌరవిం చి, విశ్వసించి వారి గెలుపులో భాగస్వాము లైన తిరువూరు నియోజకవర్గ మాదిగలందరి కీ కృతజ్ఞతలు, ధన్యవాదాలు. అదేవిధంగా ఎన్నికల్లో విజయం సాధించిన కేశినేని చిన్ని, కొలికపూడి శ్రీనివాస రావులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నామని ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ మారబత్తుల గోపాల్ మాదిగ అన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొలికపోగు రంజిత్ మాదిగ, దుబ్బాకు మురళీ మాదిగ, దొండపాటి భానుమూర్తి మాదిగ, మాదాసు టైటస్ మాదిగ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిఏ ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం: జేఎన్టీయు అనంతపురం వారు ఇటీవల విడుదల చేసిన ఎంబిఏ సెకండియర్ 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాల ఎంబిఏ విద్యార్థులు తస్లీమ్ ఖాసీమ్ 89%, ధరణీ 85.25%, కృష్ణ చైతన్య 84.5%, ఆశ్రిత 84.25%, యశ్వంత్ 84%, ఆయేషా తబ్సీమ్ 84% శాతం మార్కులు సాధించి కళాశాల టాపర్స్ గా నిలిచారని ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలియజేశారు. ఈ సందర్భముగా పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, ఎంబిఏ హెచ్ఓడి షబానాబి, అధ్యాపకులు అభినందించారు.




# ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి మైదుకూరు టిడిపి నేతలు

మైదుకూరు, సూర్య న్యూస్ : ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా విజయవాడలో ప్రమాణస్వీకారం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి నేతలు విజయవాడకు తరలి వెళ్లారు.టీడీపీ యువ నేత ఏపీ రవీంద్ర, బ్రహ్మంగారి మఠం మండల ఇంచార్జి చెన్నుపల్లి సుబ్బారెడ్డి ,ఇతర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# డెంగీతో ఏ ఒక్క చిన్నారి మరణించకూడదు

## పక్కాగా ఫ్రైడే డ్రైడే నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశం



అనంతపురం క్రైమ్ ( సూర్య వాస్తవం) : జిల్లాలో డెంగీ వ్యాధితో ఒక్క చిన్నారి మరణం సంభవించరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మలేరియ కార్యాచరణ ప్రణాళిక మరియు డెంగీ జ్వరంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ నెల ప్రపంచ మలేరియా నెల అని, రోజువారీగా క్యాలెండర్ సిద్ధం చేసి వివరాలు అందించాలని, క్యాలెండర్ ప్రకారం అన్ని పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో ఈ సీజన్ లో చిన్నారులు ఎవరు డెంగీతో చనిపోరాదని, చిన్నారుల జీవితంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిల్లా మలేరియా అధికారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అందరూ కలిసికట్టుగా పనిచేసి మలేరియ, డెంగీ వ్యాధులను అరికట్టాలన్నారు. ఎవరికైనా డెంగీ వ్యాధి సోకినా తక్షణమే చికిత్స అందించాలని, మానవతా దృక్పథంతో ఆలోచించి 100 శాతం చికిత్సను పక్కాగా అందించాలన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ తో కూడా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని ఎక్కడైనా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లకు సూచించారు. విస్తృతస్థాయిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తాను కూడా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు కేసులు వచ్చిన ప్రాంతాల్లో అధికారులు పర్యటించాలని, అక్కడ మలేరియ, డెంగీ వ్యాధులపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. దోమలను అరికట్టాలంటే మానవ ప్రయత్నం పకడ్బందీగా చేపట్టాలన్నారు. లార్వా స్టేజి నుంచి దోమలను అరికట్టడం చేయాలన్నారు. ఫాగింగ్, ఫ్రైడే డ్రైడే యాక్టివిటీలు, ఆయిల్ బాల్స్ వేయడం, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, తదితర అంశాలపై వివరణాత్మకంగా కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఐఈసి యాక్టివిటీలను చేపట్టాలని, వచ్చే శనివారం ఆల్ ఇండియా రేడియో కార్యక్రమంలో ఫోన్ ఇన్ లైవ్ కార్యక్రమం నిర్వహించి వ్యాధులపై ప్రజలతో మాట్లాడాలని జిల్లా మలేరియా అధికారికి సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఎఫ్ఓ వినీత్ కుమార్, ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బీఎన్ శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ డా.రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఆర్డీ పివివిఎస్.మూర్తి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డీఈవో వరలక్ష్మి, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

# బోటుమీదపల్లి ఎస్టీ కాలనీలో పర్యటన

## – ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



పుల్లంపేట, సూర్య వాస్తవం : రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం అనంతసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని బోటుమీదపల్లి ఎస్టీ కాలనీలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. బోటుమీదపల్లి ఎస్టీ కాలనీ గ్రామ ప్రజలందరూ కూడా ఈ సమస్యను గత పది సంవత్సరాల నుండి వచ్చిన ప్రతి ఒక్క అధికారికి, రాజకీయ నాయకులకి చెప్తున్నామని కానీ ఎవరూ పట్టించుకోలేదని ఎన్నికల సమయంలో వస్తారని తర్వాత మా గ్రామం వైపు కన్నెత్తి కూడా ఏ నాయకుడు చూడరని కానీ మీ మీద మాకు నమ్మకం ఉందని రైల్వేకోడూరు నియోజకవర్గంలో సుమారు 110 ఎస్టీ కాలనీలను అతి సుందరంగా అన్ని సౌకర్యాలతో మీరే తీర్చిదిద్దారని మేము తెలుసుకున్నాము, అలాగే మా ఎస్టీ కాలనీకి కూడా ముందుగా ఒక బోర్ వేయించి తాగునీటి వసతిని కల్పించాలని., ఇక్కడ నుండి బోటుమీదపల్లి గ్రామంలోకి సరైన రోడ్డు మార్గం కూడా లేదని ఆ సమస్యను కూడా మీరే తీర్చాలని వారి గోడుని వెలబుచ్చుకున్నారు.దీనికి ఆయన స్పందించి మీ సమస్యలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని ఎన్నికలు అయిపోయిన వెంటనే ముందుగా నీటి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు., నేడు 11-06-2024వ తేదీ మంగళవారం నాడు ఆ గ్రామానికి విచ్చేసి గ్రామస్తులతో మాట్లాడి బోర్ ఎక్కడ వేస్తే వాటర్ వస్తుంది అని పరిశీలించి ఒక పాయింట్ని పెట్టారు., ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు నా దృష్టికి తీసుకువచ్చిన త్రాగునీటి సమస్యను పరిష్కరించే దానికి ఒక బోర్ పాయింట్ ను కూడా పెట్టామని దగ్గర్లోనే బోర్ వేయిస్తానని మీకు ఉన్న త్రాగునీటి సమస్య లేకుండా తీరుస్తానని గట్టి హామీ ఇచ్చి భరోసా కల్పించారు.., ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నేతలు టిడిపి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటసుబ్బయ్య యాదవ్, కేతు సుబ్బరామిరెడ్డి, రజినీకాంత్ రెడ్డి, బోటుమీదపల్లి మనోహర్ రెడ్డి, జగదీష్, వెంకట్ రెడ్డి, సుబ్బరాయుడు, గోవిందయ్య, రవి, సుబ్రమణ్యం, మహేష్ నాయుడు ఇంకా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దడ పుట్టిస్తున్న జూన్...

- పిల్లల చదువులకు డబ్బులు పెట్టాల్సిన మాసం
- రైతులు కూడా పెట్టుబడి పెట్టే తరుణం • ఎటు చూసినా ఖర్చే...

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) : దడ పుట్టిస్తున్న జూన్ నెల... విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులు ఈ నెల అంటేనే వచ్చే ఖర్చు చూసి భయాందోళనలకు గురవుతున్నారు. పిల్లల చదువులకు, రైతులు కూడా పెట్టుబడి పెట్టే తరుణం కావడంతో ఈ ఖర్చులు అంటేనే వారు భయ పడుతున్నారు. వివరాల్లోకెళితే... వేసవి సెలవులు పూర్తి కాగానే పిల్లలు తిరిగి బడిబాట పట్టాల్సి రావడం.... అన్నదాత గా పేరొందిన రైతులు పొలం బాట పట్టే సమయం రానే వచ్చింది. తొలకరి సాగుకు రైతన్న ఈ నెలలోనే సన్నద్ధమవుతుండగా, విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం సైతం షురూ కానుంది. వ్యవసాయానికి పెట్టుబడి ఎంత అవసరమో, చిన్నారుల చదువులకూ అంతకన్నా ఎక్కువే ఖర్చవుతోంది. ఇది ఏటా జూన్ నెలలో తల్లిదండ్రులకు గుబులు పుట్టిస్తుంది. ఈ రెండింటికీ ఒకేసారి ఖర్చు చేయాల్సిన పరిస్థితుల్లో సామాన్య, మధ్య తరగతి ప్రజానీకం ఇబ్బంది పడుతోంది. పిల్లలను ఎంతో కొంత మంచి పేరున్న స్కూళ్లు, కళాశాలల్లో చదివించాలని తల్లిదండ్రులు ఆశప డుతుంటారు. ఇదే అదునుగా ఆయా యాజమాన్యాలు అధిక మొత్తంలో ఫీజులు గుంజుతున్నారు. విద్యార్థుల చదువులకు అవసరమైన పాఠ్య, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బ్యాగ్లు, షూష్, టై, బెల్ట్ వంటి సామాగ్రిని జగనన్న విద్యాకా నుక రూపంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఇప్పటి వరకు అందజేసింది. ఈసారి కూడా ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థులకు ఈ కానుకను చాలా వరకూ సిద్ధం చేసింది. ఈ కానుకలు ఏవి అందుతాయో, ఏవి అందవో తెలియక తల్లిదండ్రులు సతమతమవుతున్నారు.

# ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బయలుదేరిన కుప్పం నేతలు

కుప్పం ,సూర్య వాస్తవం: తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి ఆ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. కుప్పం గుడిపల్లి రామకుప్పం శాంతిపురం మండలాల నుంచి ఆ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు గుంటూరు జిల్లా అమరావతిలో జరగనున్న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలి వెళ్లారు.



# ప్రధాని మోదీ ఎంతో నమ్మకంతో నాకు సివిల్ ఏవియేషన్స్ శాఖను అప్పగించారు : రామ్మోహన్ నాయుడు



న్యూఢిల్లీ జూన్ 11 (సూర్య వాస్తవం) :ప్రధాని నరేంద్రమోదీ ఎంతో నమ్మకంతో పౌరవిమానయాన శాఖను తనకు అప్పగించారని... ఆయనకు ఇది ప్రెస్టేజ్ మినిస్ట్రీ అని తనతో చెప్పారని కేంద్రమంత్రి, టీడీపీ నేత రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... భారత రెప్యుటేషన్, మోదీ రెప్యుటేషన్‌ను అంతర్జాతీయస్థాయిలో నీ చేతిలో పెడుతున్నానని ప్రధాని మోదీ నిన్న తనతో అన్నారని గుర్తు చేసుకున్నారు. దేశ ప్రజలకు సేవలు అందించాలని సూచించారన్నారు. నిన్న కేబినెట్ భేటీ తర్వాత ప్రధాని మోదీ తనతో మాట్లాడినట్లు చెప్పారు. ఇది తనకు చాలా పెద్ద బాధ్యత అని... వయస్సుకు మించినదని అన్నారు. ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల సహకారం తీసుకొని ముందుకు సాగుతానని చెప్పారు. ఇదివరకు సివిల్ ఏవియేషన్స్ మినిస్టర్‌గా పని చేసిన జ్యోతిరాదిత్య సింధియాను కూడా కలిసి సలహాలు, సూచనలు తీసుకుంటానన్నారు. త్వరలో బాధ్యతలు చేపట్టి.. సివిల్ ఏవియేషన్‌కు సంబంధించి దేశానికి, రాష్ట్రానికి ఒక విజన్ తయారు చేసి ముందుకు సాగుతామన్నారు. తిరుపతి, విజయవాడ సహా ఏపీలో ఉన్న విమానాశ్రయాలలో ఇన్‌ఫ్రాను అభివృద్ధి చేస్తామన్నారు. సివిల్ ఏవియేషన్స్‌లో తనకంటూ ప్రత్యేక మార్క్ తీసుకువచ్చేలా పని చేస్తానని తెలిపారు. తనకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆదర్శమని... ఆయన రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్‌లో అద్భుతాలు సృష్టించారని ప్రశంసించారు. గడ్కరీ అంటే రోడ్లు... రోడ్లు అంటే గడ్కరీ అన్న విధంగా ఇప్పుడు తయారయిందన్నారు. అందుకే మరోసారి ఆయనకు అదే శాఖను అప్పగించారని గుర్తు చేశారు. అలాగే, రేపు... భవిష్యత్తులో సివిల్ ఏవియేషన్స్‌కు సంబంధించిన చర్చ జరిగితే రామ్మోహన్ నాయుడు ఉన్నప్పుడు ఇలా జరిగింది అనే మార్క్ తీసుకువస్తానని ధీమా వ్యక్తం చేశారు. తనను యంగెస్ట్ మినిస్టర్ అనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అయితే ఇది అదనపు బాధ్యత అవుతుందని పేర్కొన్నారు. ఎందుకంటే అందరి దృష్టి తనపైనే ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా ఏవియేషన్ మినిస్ట్రీలో తన మార్క్ ఉండాలనేది తన ఉద్దేశ్యమన్నారు. గతంలో ఎలా జరిగిందో తెలుసుకుంటానని... ఆ ప్రకారం ముందుకు సాగుతానని అన్నారు. ఎల్లుండి బాధ్యతలు తీసుకుంటానని చెప్పారు. అన్ని మంత్రిత్వ శాఖలకు సంబంధించిన వారితో తనకు అనుబంధం ఉందని... అలాగే రాష్ట్ర సమస్యలు తనకు తెలుసునని రామ్మోహన్ నాయుడు చెప్పారు. అందుకే ఇతర మంత్రులతో మాట్లాడి ప్రతి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి మనకు కావాల్సినవి తెచ్చుకునే వెసులుబాటు ఉందన్నారు.

## నీట్ పరీక్ష రద్దు చేయడం కుదరదు

### -విచారణను జూలై 8కి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ జూన్ 11 (సూర్య వాస్తవం) : వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ - 2024 పరీక్షలో అవతవకలు జరిగినట్లు గత కొన్ని రోజులుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్న క్రమంలోనే నీట్ ప్రవేశ పరీక్షను రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలైంది. దీనిపై జస్టిన్ విక్రమ్ నాథ్, జస్టిస్ అమనుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. పరీక్షను రద్దు చేయడం అంత సులువు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇది మీరు అనుకున్నంత సులభం కాదు. అలా చేస్తే పరీక్షకు ఉన్న గౌరవం, పవిత్రత దెబ్బతింటాయి. అందువల్ల ఈ ఆరోపణలపై మాకు సమాధానాలు కావాలని ధర్మాసనం పేర్కొంది. దీనిపై స్పందన తెలియజేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది. ఇక, ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల కౌన్సిలింగ్ పక్రియపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా ఎన్‌టీఏ తమ సమాధానం తెలియజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది మే 5వ తేదీన నీట్ యూజీ -2024 ప్రవేశ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే.

## వారణాసి నుంచి ప్రియాంక పోటీ చేసి ఉంటే మోదీ ఓడిపోయేవారు

### - రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ జూన్ 11 (సూర్య వాస్తవం) : వారణాసి లోక్ సభ నియోజకవర్గం నుంచి తన సోదరి ప్రియాంకగాంధీ పోటీ చేసి ఉంటే ప్రధాని నరేంద్రమోదీ ఓడిపోయి ఉండేవారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. వారణాసిలో కాంగ్రెస్ నేత అజయ్ రాయ్‌పై ప్రధాని మోదీ 1.52 లక్షల మెజార్టీతో గెలిచారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ... ప్రియాంక పోటీ చేసి ఉంటే మోదీ రెండు మూడు లక్షల ఓట్ల తేడాతో ఓడిపోయేవారని వ్యాఖ్యానించారు. యూపీలోని రాయ్‌బరేలిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో బీజేపీ బలాన్ని తగ్గించేందుకు రాయ్‌బరేలీ, అమేథీలతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఇండియా కూటమి పార్టీలు ఐకమత్యంతో పోరాడాయన్నారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమంలో సామాన్యులను మరిచి... పారిశ్రామికవేత్తలు, ప్రముఖులకే ప్రాధాన్యం ఇచ్చారని.. అందుకే బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు.





















IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHADBEG - CELL - 918500425222.